News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :355 | ఖమ్మం | బుధవారం ఫిబ్రవరి 4, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రతిష్ఠాత్మకంగా మునిసిపోల్స్

## అందరూ క్షేత్రస్థాయిలో ఉండాలి



- సర్వేల్లో 90 శాతం కాంగ్రెస్ కే సానుకూలం..
- ఇన్ చార్జి మంత్రులు అందర్నీ కలుపుకొని వెళ్లాలి..
- రెండ్రోజులకోసారి జూమ్ లో భేటీ
- మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి..
- లోక్సభ నియోజకవర్గాల వారీగా సమీక్ష
- వార్డుల్లో బీసీలకు 56శాతం ఇచ్చినట్లు లెక్క
- రెబెల్ అభ్యర్థులు 2శాతం లోపేనని గుర్తింపు

రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న అన్ని పురపాలికలు, నగరపాలికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పేర్కొన్నారు. 90 శాతానికి పైగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతోందని, మిగిలిన స్థానాల్లోనూ కచ్చితంగా గెలిచేలా కృషిచేయాలని తెలిపారు. వచ్చే పది రోజులు అత్యంత కీలకమని, ఎన్నికల ప్రచారంలో మంత్రులందరూ పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలని సూచించారు. జూబ్లీహిల్స్ క్యాంప్ కార్యాలయంలో మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, శ్రీధర్బాబు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, పార్టీ రాష్ట్ర ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు

- మిగతా2లో



## భారత్ కు అమెరికా నుంచి బెస్ట్ డీల్ వచ్చింది

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 03: అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందానికి ఇరు దేశాలు అంగీకరించాయి. దీనివల్ల ప్రస్తుతం భారతీయ ఉత్పత్తుల పై 25 శాతం ఉన్న సుంకాలు గణనీయంగా 18 శాతానికి తగ్గాయి. అయితే భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం పై కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డీల్ పై హర్షం వ్యక్తం చేశారు. భారత్ కు అమెరికా నుంచి బెస్ట్ డీల్ కుదిరిందని తెలిపారు. భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందం పై కేంద్ర మంత్రి పీయుష్ గోయల్

- మిగతా2లో

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం పెద్ద నిర్ణయం

### ప్రధాని మోదీకి సన్మానం



- వాణిజ్య ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను సన్మానం
- ప్రధానిని పార్లమెంటు ఆవరణలో సన్మానించిన ఎన్డీయే ఎంపీలు
- 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు

భారత్తో ట్రేడ్ డీల్కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎన్డీయే ఎంపీలు సన్మానం చేశారు. ఈ ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను వారు సన్మానం చేశారు. ఈ సన్మానం సమయంలో ఎంపీలు 'భారత్ మాతాకీ జై',

- మిగతా2లో



## వ్యవసాయం పై తలవంచని భారత్, ట్రేడ్ డీల్ పై క్లారిటీ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 03: భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. భారత్ అమెరికా ఉత్పత్తులను భారీగా కొనుగోలు చేయడానికి అంగీకరించిందని ట్రంప్ వెల్లడించడంతో, వ్యవసాయం, ఇంధనం, సుంకాల పై అనేక సందేహాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వ వర్గాలు రంగం లోకి దిగాయి. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్ట మైన సంకేతాలు ఇచ్చాయి. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వ్యవసాయ, పాడి ఉత్పత్తుల పై సుంకాలను తగ్గించేందుకు

- మిగతా2లో

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

### రోడ్డు ప్రమాదాలను నివారించేలా అవగాహన

### ప్రతిజ్ఞ వెబ్సైట్ ప్రారంభంలో మంత్రి పొన్నం ప్రభాకర్



రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్సైట్ను సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు. ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

- మిగతా2లో

## రైతుల రక్తం, శ్రమను ప్రధాని మోదీ అమ్ముకున్నారు



భారత్– అమెరికా మధ్య తాజాగా హఠాత్తుగా కుదిరిన వాణిజ్య ఒప్పందం పై లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టి మరీ ఈ ఒప్పందం చేసుకున్నారంటూ ప్రధాని మోదీ పై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం

- మిగతా2లో

# హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది



- వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి
- ఉచిత పథకాల కోసమే బడ్జెట్ అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్న కిషన్ రెడ్డి

- మిగతా2లో



## మయన్మార్లో భూకంపం...

### కోల్కతాలోనూ ప్రకంపనలు

- మయన్మార్లో 5.9 తీవ్రతతో సంభవించిన భూకంపం
- కోల్కతా, బంగ్లాదేశ్లోనూ కనిపించిన ప్రభావం
- భూమికి 63 కి.మీ. లోతున భూకంప కేంద్రం గుర్తింపు
- ప్రస్తుతానికి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం నమోదు కాలేదు

మయన్మార్లో మంగళవారం రాత్రి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.9గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం మయన్మార్లో ఉన్నప్పటికీ, దీని ప్రభావం భారత్లోని పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాతో పాటు బంగ్లాదేశ్లోనూ స్పష్టంగా కనిపించింది.

- మిగతా2లో



## పుర వీధుల్లో టికెట్ల రగడ

- జగిత్యాల కాంగ్రెస్లో దుమారం లేపిన సర్దుబాటు
- భారాస వారికి ఎమ్మెల్యే బీఫాంలు ఇచ్చారని జీవన్రెడ్డి మండిపాటు
- ఉమ్మడి కరీంనగర్లో పలు చోట్ల భారాస నేతల ఇళ్ల ముందు అభ్యర్థుల ఆందోళన



పుర పోరులో టికెట్ల రగడ ఆందోళనలకు కారణమైంది. పార్టీ టికెట్ వస్తుందని నమ్మి నామినేషన్లు వేసిన వారు చివరి నిమిషంలో బీ ఫాంలు అందకపోవడంతో నిరసనలకు దిగారు. తమకు అన్యాయం జరిగిందని కొందరు కంటతడి పెట్టగా మరికొందరు పార్టీలకు రాజీనామా చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులకు టికెట్ల కేటాయింపు రాజకీయ దుమారం రేపింది. పార్టీ అధిష్ఠానం జగిత్యాలలో మాజీ ఎమ్మెల్సీ జీవన్రెడ్డి వర్గానికి 20, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్

- మిగతా2లో

## భారత్ చమురు కొనుగోళ్లు నిలిపివేస్తామని మాతో చెప్పలేదు..

### రష్యా స్పందన....



రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేయనుందంటూ ట్రంప్ చేసిన ప్రకటన పై క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందించారు. ఈ విషయంలో దిల్లీ నుంచి ఎలాంటి ప్రకటనా రాలేదని చెప్పారు.మంగళవారం క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి

- మిగతా2లో

# ప్రతిష్ఠాత్మకంగా మునిసిపోల్స్

- మొదటి పేజి తరువాయి

వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డిలతో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. జిల్లాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రుల నుంచి క్షేత్రస్థాయి పరిస్థితులను సీఎం తెలుసుకున్నారు. పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో రాజకీయ పరిణామాలు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సుమారు రెండు గంటల పాటు చర్చించారు. నియోజకవర్గాల వారీగా మంత్రులతో సమీక్షించారు. ఏయే పురపాలికల్లో పార్టీ బలంగా ఉంది? ఎక్కడెక్కడ బలహీనంగా ఉంది? ఎక్కడ భారాస, భాజపాల నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలున్నాయి? తదితర అంశాల వారీగా ముఖ్యమంత్రి చర్చించారు. సర్వేల్లో వెనుకబడిన మున్సిపాలిటీల్లో పరిస్థితులను ముఖ్యమంత్రి విశ్లేషించారు. ఎప్పటికప్పుడు ఇన్‌ఛార్జి మంత్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రోజువారీగా నివేదికలను తనకు అందజేయాలని ఆదేశించారు.

**గెలుపు బాధ్యత పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జులదే**

"మున్సిపాలిటీల వారీగా పార్టీ నిర్వహించిన అంతర్గత సర్వేలు కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూలంగా ఉన్నాయి. భారీ ఆధిక్యం వస్తుందని సర్వేలు చెబుతున్నాయి. దాదాపు 90 శాతానికి పైగా ఓటర్లు కాంగ్రెస్ పార్టీపై, రాష్ట్ర ప్రభుత్వంపై సానుకూలంగా ఉన్నారని తేలింది. అత్యధిక మున్సిపాలిటీలు, నగరపాలికల్లో భారాస, భాజపాలు మనకు దరిదాపుల్లో లేవు. కొన్ని పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో మనం పుంజుకోవాల్సిన అవసరముంది. వీటిలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచి తీరాలి. ఎక్కడెక్కడ లోపాలున్నాయో సరిదిద్దుకుంటూ పక్కా వ్యూహంతో ముందుకెళ్లాలి. మంత్రులందరూ పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాలి. చిన్న అవకాశాన్ని కూడా జారవిడవద్దు. ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలి. సమన్వయంతో, సమష్టిగా ముందుకెళ్లాలి. అసంతృప్త నేతలను బుజ్జగించాలి. ఓట్లు చీలకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక నాయకులదే. పాత-కొత్త నేతలను సమన్వయం చేసుకోవాలి. గెలుపు బాధ్యత ఆయా పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జులదే.

**ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కొనేలా..**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలి. బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును ఎండగట్టాలి. ఎనిమిది మంది భాజపా ఎంపీలుండి.. వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులైనా.. తెలంగాణ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైన తీరును ఓటర్లకు తెలియజేయాలి. భారాస ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను, ఆర్థిక విధ్వంసాన్ని విడమర్చి చెప్పాలి. భారాస, భాజపాలు మన ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి. పోలింగ్ తేదీ వరకూ మంత్రులందరూ సీరియస్‌గా క్షేత్రస్థాయి ప్రచారంలో పాల్గొనాలి. నియోజకవర్గాల్లోనే ఉండి ఎప్పటికప్పుడు రాజకీయ పరిణామాలను పర్యవేక్షిస్తుండాలి. ఏమైనా సమస్యలుంటే ఎప్పటికప్పుడు పీసీసీ చీఫ్, వార్‌రూమ్ దృష్టికి తీసుకెళ్లాలి. అన్ని వార్డుల్లోనూ ఇంటింటికీ విస్తృత ప్రచారం చేయాలి. మన ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, ఉద్యోగాల భర్తీ, అభివృద్ధి పనులు.. తదితర అంశాలను బలంగా తీసుకెళ్లాలి. మనకు ఓటర్లు అనుకూలంగా ఉన్నారు. వారిని పోలింగ్ బూత్ వరకూ తీసుకొచ్చే వరకూ అప్రమత్తంగా ఉండాలి" అంటూ మంత్రుల సమావేశంలో సీఎం దిశానిర్దేశం చేశారు.

## వ్యవసాయం పై తలవంచని భారత్, ట్రేడ్ డీల్ పై క్లారిటీ

-మొదటిపేజీ తరువాయి

భారత్ గతం నుంచే అంగీకరించలేదని, ఇప్పటికీ అదే నిర్ణయం పై నిలబడి ఉందని ప్రభుత్వ వర్గాలు పునరుద్ఘాటించాయి. ఈ రంగాలు అత్యంత సున్నిత మైనవని, దేశీయ రైతులను దెబ్బతీసే నిర్ణయాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోబోమని తేల్చిచెప్పాయి. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులే అసలు చిక్కు అమెరికా ప్రభుత్వం తన రైతులకు భారీ సబ్సిడీలు అందిస్తుంది. దీంతో వారు తమ వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకు ఎగుమతి చేయగలుగుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఉత్పత్తి ఖర్చుకంటే కూడా తక్కువ ధరలకు సరుకులు విదేశాలకు చేరుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ సుంకాలను తగ్గిస్తే, దేశీయ రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ట్రేడ్ డీల్ చర్చల్లో ఇంతకాలంగా ప్రతిష్టంభన కొనసాగడానికి ఇదే ప్రధాన కారణమని వర్గాలు వెల్లడించాయి. వెనెజువెలా చమురు కొనుగోలు పై స్పష్టత, ఇంధన సరఫరా అంశంలోనూ ప్రభుత్వం తన వైఖరిని వివరించింది. అంతర్జాతీయ ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు వెనెజువెలా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయలేదని, ఇప్పుడు ఆ ఆంక్షలు ఎత్తివేయడంతో మార్కెట్ ధరలకు అనుగుణంగా కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపింది. ఇంధన దిగుమతుల విషయంలో దేశ ప్రయోజనాలే ప్రధానం అని స్పష్టం చేసింది. మూడు రోజుల క్రితం డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ, ఇరాన్ కు బదులుగా వెనెజువెలా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే దిశగా చర్చలు జరిగాయని వ్యాఖ్యానించారు. ట్రంప్-మోదీ చర్చల తర్వాత ప్రకటన సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ తో టెలిఫోన్ సంభాషణ అనంతరం ట్రంప్ ఈ ట్రేడ్ డీల్ విషయాన్ని బహిరంగంగా ప్రకటించారు. ఆయన ప్రకారం, భారత ఉత్పత్తుల పై అమెరికా విధిస్తున్న 25 శాతం సుంకాలను 18 శాతానికి తగ్గించనున్నారు. అయితే, ఈ వాణిజ్య ఒప్పందం గురించి ప్రధాని మోదీ ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు. సుంకాల తగ్గింపును మాత్రమే ఆయన ధ్రువీకరించారు. ఆర్థికంగా లాభం, కానీ కీలక రక్షణలు యథాతథం ప్రభుత్వ వర్గాల అంచనా ప్రకారం, ఈ ఒప్పందం ద్వైపాక్షిక వాణిజ్యానికి అనుకూల వాతావరణాన్ని సృష్టించనుంది. రాబోయే సంవత్సరాల్లో భారత్-అమెరికా వాణిజ్య లక్ష్యం అయిన 500 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నాయి. అయితే, వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి కీలక రంగాలకు సంబంధించిన రక్షణల పై మాత్రం ఎలాంటి రాజీ లేదని స్పష్టంచేశాయి. గత ఏడాది రష్యా చమురు కొనుగోళ్ల అంశం పై అమెరికా విధించిన భారీ సుంకాలతో భారత్-అమెరికా సంబంధాలు తీవ్ర ఒత్తిడికి లోనైన నేపథ్యంలో, తాజా పరిణామాలు వ్యూహాత్మకంగా కీలకంగా మారాయి. దేశీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## రైతుల రక్తం, శ్రమను ప్రధాని మోదీ అమ్ముకున్నారు

-మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ లో రాష్ట్రపతి ప్రసంగం పై ధన్యవాద తీర్మానం పై రాహుల్ మాట్లాడకుండా బీజేపీ సభ్యులు తీవ్ర ఆటంకాలు సృష్టించారు. దీంతో సభ వాయిదా పడింది. అనంతరం బయటికి వచ్చిన రాహుల్ మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ భయపడుతున్నారని, అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయి ఉందని, కానీ ఇవాళ ఎలాంటి కారణం లేకుండానే డీల్ జరిగిపోయిందన్నారు. మోదీ నిన్న సాయంత్రం ఈ డీల్ పై సంతకం చేశారని గుర్తుచేశారు. ఆయన పై తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. మోదీ కి ఇమేజ్ పోతుందనే భయం పట్టుకుందన్నారు. మాజీ ఆర్మీ ఛీఫ్ నరవణే పుస్తకంలో అంశాల పేరుతో తనను అడ్డుకున్నారని, కానీ ఇది అసలు విషయం కాదన్నారు. ఇది ప్రజలు గమనించాలన్నారు. లోక్ సభలో విపక్ష నేతను రాష్ట్రపతి ప్రసంగం పై ధన్యవాదాలు చెప్పకుండా తొలిసారి అడ్డుకున్నారన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా మన దేశంలో రైతుల రక్తం, శ్రమను ప్రధాని మోదీ అమ్ముకున్నారన్నారు. వారితో పాటు దేశాన్ని కూడా అమ్మేశారన్నారు. మోదీ భయపడుతున్నారని, ఎందు కంటే ఆయనకు ఈ ఇమేజ్ తెచ్చినవారే దాన్ని చెడగొడుతున్నారన్నారు. అమెరికా ప్రభుత్వం అదానీనీ టార్గెట్ చేయడం లేదని, మోదీ ఆర్థిక బలాన్ని టార్గెట్ చేస్తోందన్నారు. అలాగే ఎప్ స్టీన్ ఫైల్స్ ద్వారా మోదీ ని టార్గెట్ చేస్తున్నారన్నారు. ఎప్ స్టీన్ ఫైల్స్ ను అమెరికా ఇంకా విడుదల చేయలేదన్నారు. ఈ రెండు అంశాలు ప్రధాని మోదీ రాజీపడ్డారనే దానికి నిదర్శనం అన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రభుత్వ సహాయ సహకారాలు

-మొదటిపేజీ తరువాయి

సహకారంతో ఏడాదిన్నరలో విశాఖ స్టీల్ ప్లాంట్ అనూహ్య ప్రగతి సాధించింది. గతంలో ఎదుర్కొన్న నష్టాల నుంచి స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) ప్రస్తుతం లాభాల బాట పట్టింది. హాట్ మెటల్ ప్రొడక్షన్‌లో రోజుకు 19,401 టన్నుల ఉక్కు ఉత్పత్తికి ఈ సంస్థ చేరుకుంది. 2024-25 రెండో త్రైమాసికం (సెకండ్ క్వార్టర్)లో కేవలం రోజుకు 9,215 టన్నుల మాత్రమే ఈ సంస్థ ఉత్పత్తి చేసేది. మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పని చేస్తుండడంతో భారీగా ఉత్పత్తి పెరిగింది. స్టీల్ ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్‌లో రికార్డు స్థాయిలో 94 శాతానికి చేరుకుంది. 2024-25 రెండో త్రైమాసికం (సెకండ్ క్వార్టర్)లో కేవలం రోజుకు 45 శాతం మాత్రమే ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. ఈ ఆర్థిక నష్టాల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో దూసుకెళ్తోంది. 2024 సెప్టెంబర్‌లో ఎదుర్కొన్న రూ.486 కోట్ల నష్టాల నుంచి గట్టెక్కి 2026 జనవరిలో రూ.54 కోట్ల లాభాన్ని విశాఖ స్టీల్ సాధించింది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.11 వేల కోట్ల సాయంతో విశాఖ స్టీల్ నిలదొక్కుకుంది. ప్రస్తుతం ఈ స్టీల్ ప్లాంట్ కు క్రెడిట్ రేటింగ్ పెరిగినట్లు అధికారులు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర ఉక్కు కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సీఎండీ మనీష్ రాజ్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మయన్మార్‌లో భూకంపం...

-మొదటిపేజీ తరువాయి

పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

అందుకున్న సమాచారం ప్రకారం, మయన్మార్‌లోని మాగ్వే రీజియన్‌లో, యెనాంగ్యాంగ్ పట్టణానికి 95 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూమికి 63 కిలోమీటర్ల లోతున, స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 10:04 గంటలకు ఈ భూకంపం సంభవించింది. కోల్‌కతాతో పాటు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోనూ ప్రజలు భూప్రకంపనలను స్పష్టంగా గుర్తించారు. ఈ భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం అందలేదు. అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. సోమవారం అండమాన్, నికోబార్ దీవుల్లో 4.6 తీవ్రతతో భూకంపం వచ్చిన మరుసటి రోజే మయన్మార్‌లో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## భారత్ చమురు కొనుగోళ్లు నిలిపివేస్తామని మాతో చెప్పలేదు..

-మొదటిపేజీ తరువాయి

పెస్కోవ్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో వాణిజ్య ఒప్పందం ప్రకటించిన తర్వాత కూడా భారతదేశం రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేస్తుందని ఎటువంటి ప్రకటన ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటివరకు న్యూ ఢిల్లీ నుండి మాకు ఎటువంటి ప్రకటనలు రాలేదు అని పెస్కోవ్ ఏఎఫ్పి మరియు ఇతర విలేకరులతో అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ తో ఒక వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. ఈ ఒప్పందంలో, రష్యన్ చమురు కొనుగోళ్లను నిలిపివేయడం లేదా తగ్గించడం అనే అంశం చర్చించబడినట్లు ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ ప్రకారం, మోదీ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే, ఈ హామీ పై న్యూ ఢిల్లీ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో భాగంగా రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందంటూ డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన పై క్రెమ్లిన్ స్పందించింది. వాషింగ్టన్-న్యూ ఢిల్లీ మధ్య ట్రేడ్ ఒప్పందం కుదిరిందంటూ ట్రంప్ తన 'ట్రూత్'లో పోస్ట్ చేశారు. రష్యన్ చమురు కొనుగోళ్లను ఆపడానికి, అమెరికా, వెనెజువెలా నుంచి కొనుగోలు చేయడానికి భారత్ అంగీకరించినట్టు ట్రంప్ ప్రకటించారు. దీని పై మోదీ వెంటనే స్పందించారు. భారత ఉత్పత్తుల పై ఇక నుంచి 18 శాతమే అమెరికా సుంకాలు అమలవుతాయని, ఇది సంతోషకరమని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. అయితే రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసే విషయం పై ఎలాంటి అధికారిక ప్రకటనా చేయలేదు. ఇండియాతో విలువైన సంబంధాలు రష్యా: రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేయనుందంటూ ట్రంప్ చేసిన ప్రకటన పై క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడారు. ఈ విషయంలో న్యూ ఢిల్లీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదని చెప్పారు. భారత్ తో తమకు విలువైన సంబంధాలు ఉన్నాయని, ఇరుదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగ్యస్వామ్యం కొనసాగుతుందని చెప్పారు. అమెరికా-భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మేము గౌరవిస్తున్నాం. అయితే రష్యా-ఇండియా మధ్య కీలక రంగాల్లో అత్యంత లోతైన, విస్తృతమైన సహకారం కూడా ఏమాత్రం తక్కువ కాదు. ఇది మాకు అత్యంత ముఖ్యం కూడా, ఢిల్లీతో మా దైపాక్షిక సంబంధాలను మరింత విస్తృత పరుచుకోవాలన్నదే మా అభిమతం అని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధ 2022 లో ప్రారంభ మైన తర్వాత రష్యా నుంచి డిస్కౌంట్ తో ముడిచమురును కొనుగోలు చేస్తున్న దేశాల్లో భారత్ కీలకంగా ఉంది. ఇది పశ్చిమ దేశాలకు కన్నెర్ర అవుతోందని వివరించారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం పెద్ద నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఈ భేటీ నేపథ్యంలో మొదట మోదీని సన్మానించారు. అనంతరం పార్లమెంటులో ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశనం చేశారు.కాగా, భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి ఇరు దేశాలు అంగీకరించిన విషయం తెలిసిందే. భారత్‌పై ప్రతీకార సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నామని ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై 50 శాతం సుంకం ఉండగా ఇప్పుడు అది 18 శాతానికి తగ్గుతుంది. ఈ 50 శాతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. ఇప్పుడు అదనపు సుంకాలను తొలగిస్తున్నట్లు అమెరికా తెలిపింది.

## భారత్ కు అమెరికా నుంచి బెస్ట్ డీల్ వచ్చింది

-మొదటిపేజీ తరువాయి

హర్షం వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య జరిగిన ఈ ఒప్పందం కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుందని పేర్కొన్నారు. వాణిజ్య పరంగా అనేక అవకాశాలను ఈ డీల్ ఇస్తుందని తెలిపారు. ఈ మేరకు అమెరికాతో మంచి ఒప్పందం జరిగిందని స్పష్టం చేశారు. ఈ ఒప్పందంతో భారత్ లోని రైతులు ఏమాత్రం నష్టపోరని తెలిపారు. భారత్ కు మున్ముందు శుభ ఫలితాలు సమకూరుతాయని పీయుష్ గోయల్ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం పై భారత్, అమెరికా ప్రజలకు అభినందనలు తెలిపారు  మంత్రి పీయుష్ గోయల్. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలను బలోపేతం చేయడంలో ప్రధాని మోదీ, ట్రంప్ ప్రదర్శించిన దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, నిబద్ధతకు కృతజ్ఞతలు అని పీయుష్ గోయల్ పేర్కొన్నారు. భారత్- అమెరికా మధ్య జరిగిన ఈ ఒప్పందం రైతులు, కార్మికులు, పారిశ్రామిక వేత్తలకు అవకాశం కల్పిస్తోందన్నారు. ఇరు దేశాల మధ్య జరిగిన ఈ డీల్ కేవలం కేవలం ఒప్పందం మాత్రమే కాదని భారత్- అమెరికా మధ్య సంబంధాలను పునర్నిర్మించే దిశ మాత్రమే కాకుండా వికసిత్ భారత్- 2047 కు కీలక మలుపు అని స్పష్టం చేశారు. ఇక సోమవారం ఫిబ్రవరి 2 న భారత్- అమెరికా మధ్య వాణిజ్య సంబంధంలో కీలక పరిణామం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. భారతీయ వస్తువుల పై ఇప్పటికే ఉన్న 25 శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ తో ఫోన్ కాల్ అనంతరం ఈ మేరకు తన సొంత సామాజిక మాధ్యమ మైన ట్రూత్ సోషల్ లో ఇదే విషయం పై పోస్టు చేశారు. ఇవాళ ప్రధాని మోదీ తో మాట్లాడాను. ఆయన నాకు గొప్ప స్నేహితుడు, అలాగే శక్తివంత మైన నాయకుడు అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపడానికి.. యూఎస్, వెనిజులా నుంచి కొనుగోలు చేయడానికి ఆయన అంగీకరించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అంగీకారం కుదిరింది అని ట్రంప్ పేర్కొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

- మొదటి పేజి తరువాయి

రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్సైట్ను సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు. ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. పౌరులు, తల్లిదండ్రులను రోడ్డు భద్రతకు స్పృహతో కట్టుబడి ఉండేలా ప్రోత్సహించడం, ప్రాణాలను రక్షించడం ఉమ్మడి బాధ్యత అని సురక్షితమైన అలవాట్లు ఇంట్లోనే ప్రారంభమై ప్రతి రహదారిపై కొనసాగుతాయని గుర్తించడం రవాణా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు వినియోగదారులలో క్రమశిక్షణ, అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించే దార్శనికతను పునరుద్ఘాటించారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను పాటించడానికి మరియు రోడ్డుపై ఉన్న ప్రతి జీవితాన్ని గౌరవించడానికి పౌర ప్రతిజ్ఞను తీసుకోవచ్చు, తల్లిదండ్రులు తల్లిదండ్రుల ప్రతిజ్ఞను ఉదాహరణగా తీసుకొని, పిల్లలలో సురక్షితమైన అలవాట్లను రూపొందించవచ్చు. ఈ చొరవ రోడ్డు భద్రత అంటే కేవలం అమలు మాత్రమే కాదని, కుటుంబాలు, పిల్లలు మరియు తెలంగాణలోని ప్రతి తోటి పౌరుడికి సమిష్టి వాగ్దానం అని గుర్తు చేస్తుంది.ఇది రోడ్డు భద్రతకు ప్రభుత్వం యొక్క బలమైన సంస్థాగత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ .. విద్యార్థులకు తల్లిదంత్రులతో ఉన్న బంధాన్ని రవాణా శాఖ రోడ్డు భద్రతకు ఉపయోగించుకోవడానికి ఈరోజు రవాణా శాఖ రోడ్డు భద్రత ప్రతిజ్ఞా వెబ్సైట్ ప్రారంభించిందిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రతిజ్ఞ రాబోయే కాలంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి కారణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు నిబంధనల పాటిస్తామని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర అగ్రిమెంట్ ద్వారా విద్యార్థులతో ఉన్న వారి బాండింగ్ తో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆకాక్షించారు. ఇది ఆ+-లనైన్ లో క్షేత్ర స్థాలు-లో ప్రతి మోటార్ వెహికిల్ ఉన్న వారి దగ్గరకు తీసుకుపోయి రవాణా శాఖ అధికారులు పెద్ద ఉద్యమంలో తీసుకుపోవాలి. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్ పె+-టటెం తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026-27 బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం తీసుకువచ్చిన బడ్జెట్ అన్నారు. ఉచితాలు ప్రవేశపెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని అన్నారు.వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లు కేటాయించామని, మేడారం జాతరకు కేంద్రం రూ.3.70 కోట్లు కేటాయించిందని అన్నారు.నైనీ బొగ్గు బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ తన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకుందని విమర్శించారు.

## పుర వీధుల్లో టికెట్ల రగడ

-మొదటిపేజీ తరువాయి

సంజయ్ వర్గీయులకు 30 టికెట్ల చొప్పున సర్దుబాటు చేసింది. అధిష్ఠానం తీరుని తప్పుబడుతూ జీవన్‌రెడ్డి వర్గీయులు స్థానిక ఇందిరాభవన్ వద్ద నినాదాలు చేశారు. టికెట్ దక్కని వారంతా జీవన్‌రెడ్డి వద్దకు వెళ్లి గోడు వెళ్లబోసుకోవడంతో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన మెడ కోసినంత పని చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుది జాబితాలోనూ మార్పులు చేశారని కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాన్ని రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్తానన్నారు. పనిచేసేవాళ్లకు.. ఏళ్లతరబడి జెండా మోసిన వారికి కాకుండా భారాస వాళ్లకు ఎమ్మెల్యే కాంగ్రెస్ టికెట్లు పంచుకున్నారని మండిపడ్డారు.

**బందోబస్తు నడుమ బీఫాంల పంపిణీ**

ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు ఎమ్మెల్యే ఇంటి వద్ద పహారా పెట్టారు. మల్యాల చౌరస్తా సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పోలీసుల భద్రత నడుమ ఎమ్మెల్యే బీ-ఫాంలను అందించారు. 29 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తోపారపు లావణ్య బీ-ఫాంను అందించే క్రమంలో ఆరుమల్ల పవన్ అనే వ్యక్తి చింపేశారు. అక్కడ ఇరువర్గాలకు వాగ్వాదం జరగడంతో పోలీసులు అక్కడినుంచి వారిని పంపించారు. తర్వాత మరో బీ-ఫాంను ఆమెకు అందజేశారు.

## అభ్యర్థుల చేతికి 'బీ-ఫామ్'.. ప్రచారానికి 'శ్రీకారం'!

- ఏదులాపురం మున్సిపల్ పోరులో 'హస్తం' దూకుడు
- బీ-ఫామ్‌లు అందజేసి...అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం :** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అందజేశారు. దీంతో మున్సిపల్ కోటపై 'హస్తం' జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది.

గెలుపే లక్ష్యంగా గడప గడపకూ..

బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని మంత్రి సూచించారు. "అధికారికంగా బీ-ఫామ్‌లు అందాయి.. ప్రభుత్వ ప్రజారంజక పాలనను, అమలు చేస్తున్న గ్యారంటీలను వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

క్లీన్ స్వీపే టార్గెట్!

వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఏదులాపురంలోని అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేతుల మీదుగా బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార క్షేత్రంలోకి అడుగుపెట్టారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గణపారపు వీరయ్య



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం :** 27వ వార్డులో నివాసం ఉంటున్న సీపీఐ సీనియర్ నాయకుడు గణపారపు వీరయ్య ఇంటికి మంగళవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా గణపారపు వీరయ్య, మధుతో పాటు మరో 20 మంది సీపీఐ నాయకులకు మంత్రి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలకు మరింత ప్రాధాన్యత చేకూరింది.

## చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట కు భూమి పూజ

విగ్రహ నిర్మాణ దాత ఎంపీ రఘునందన్ రావు




**పిబ్రవరి 03 ( సీ కే న్యూస్) చేగుంట/**మరాఠా వీరుడు సామ్రాజ స్థాపకుడు చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణం కోసం మంగళ వారం పొలంపల్లి లో, మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో భూమి పూజ చేయడం జరిగింది, గ్రామ పెద్దలు మాట్లాడుతూ చత్రపతి శివాజీ (1630బ1680)మరాఠా సామ్రాజ్య స్థాపకుడు భారతదేశ చరిత్రలో ఒక గొప్ప యోధుడు,అతను మరాఠా సామ్రాజ్యనీ స్థాపించి,మొగల్ సామ్రాజానికి వ్యతిరేకంగా పోరాడి,భారతదేశంలో హిందూ రాజ్యని స్థాపించాడు, బాల్యం, విద్య,శివాజీ 1645 లో, తన తండ్రి నుండి స్వతంత్రుడై,తన సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు,శివాజీ తన సైనిక నైపుణ్యం వ్యూహాలతో మొగల్ సామ్రాజానికి వ్యతిరేకంగా పోరాడి,అనేక విజయాలు సాధించాడు, వారి విజయాలు 1659 : ప్రతాప్ గాడ్ యుద్ధంలో మొగల్ సేనాని అఫ్జల్ కన్ ను ఓడించాడు,1665 : పురందర్ సంది కుదుర్చుకున్నాడు,1674 : రాజ్యాభిషేకం చేసుకొని, చత్రపతి (ఇంపీరియల్ టైటిల్) అనే బిరుదును స్వీకరించాడు,శివాజీ మరణం 1680 ఏప్రిల్ 3న రాజ్ గడ్ కోటలో మరణించాడు, వారు చేసిన సేవలకు గుర్తుగా విగ్రహ నిర్మాణం చేయడం జరిగిందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో,గ్రామ పెద్దలు, శ్రీరామ్ సభ్యులు,అంబేద్కర్ యూత్ సభ్యులు, స్నేహ యూత్ సభ్యులు, శివాజీ యూత్ సభ్యులు, హనుమాన్ యూత్ సభ్యులు, బజరంగ్ దళ్ యూత్ సభ్యులు, ఆదర్శ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు,

## మృతుడి కుటుంబానికి ఆర్ఎంఎస్ ఫౌండేషన్

ద్వారా 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేత

**సీకే న్యూస్ రిపోర్టర్ రిపోర్టర్ వల్లందాస్ నవీన్ :**పనకబండ గ్రామానికి చెందిన నల్లపోగుల సోమయ్య గారు ఇటీవల కాలం అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ =మీా పౌండేషన్ ద్వారా రాధారపు మల్లేశం ఉప సర్పంచ్ గారు వారి కుటుంబానికి 25 నెస్త్ర బియ్యం బ్యాగ్ అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బత్తిని జయరాములు.ఫైళ్ళ సతీష్. నల్లపోగుల వెంకన్న. బత్తిని సతీష్. నల్లపోగుల ఉప్పలయ్య . బి.మల్లేష్ .మార్గం సుజాత.నిలుగొండ జయమ్మ.బత్తిని నవీన్. పోలేపేల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# అప్పుడు అరాచకం.. ఇప్పుడు ఆరాటం!

- నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాదే
- గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి పొంగులేటి నిప్పులు
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం :** "అధికారంలో ఉన్న పదేళ్లు నిరుపేదల ఇళ్ల స్థలాల గురించి పట్టించుకోకుండా అరాచకంగా వ్యవహరించిన వారు... నేడు ఎన్నికలు రాగానే ఓట్ల కోసం ఆరాటపడుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 12, 13 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఆయన పాల్గొని విపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. గత పాలకులు పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేశారని, ఆనాడు అర్హులైన వారికి స్థలాలు ఇవ్వకుండా వంచించారని ఆయన మండిపడ్డారు.

సొంతింటి కలను నెరవేరుస్తాం

ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి పొంగులేటి ప్రజలకు కీలక భరోసా ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని కూడా నేనేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, వాటిలో ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టించి ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఏప్రిల్ నుంచి వరుస విడతల్లో ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చే వరకు విశ్రమించనని హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాలతో పేదల చెంతకు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి వివరించారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైన్ల పనులను వేసవి లోపే పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో దీవించినట్టే, ఏదులాపురం మున్సిపాలిటీ బరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు.

## కార్మిక హక్కులను కాపాడుకునేందుకే సార్వత్రిక సమ్మె.



- సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి.
- సార్వత్రిక సమ్మె విజయవంతానికై విస్తృత ప్రచారం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 03,** వేలాది మంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న హక్కులను పరిరక్షించుకు నేందుకే ఈ నెల 12వ తారీకున యావత్ కార్మికు లోకం సార్వత్రిక సమ్మెకు దిగుతుందని ఈ సార్వత్రిక సమ్మె విజయవంతం తో మోడీ సర్కార్ దిగిరాక తప్పదని సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి అన్నారు. ఈనెల 12వ తారీకున జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణ వ్యాప్తంగా సిఐటియు బృందం విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం జిసిసి కార్మికుల ఉద్దేశించి ఎంపీ నర్సారెడ్డి మాట్లాడుతూ కార్మికుల చట్టాల స్థానంలో మోడీ సర్కార్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్రమైన ద్రోహాన్ని తలపెట్టారని ఆరోపించారు. కనీస పనికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా పని భద్రత కల్పించాలని కార్మికులు స్వచ్ఛందంగా యూనియన్లు పెట్టుకునే చట్టాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్లతో జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ జెండాలను పక్కనపెట్టి ఒక్కటే ఎజెండాగా కదిలి రావాలని కోరారు. నూతన కోళ్ళ తో ఇప్పటికే పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో 12 గంటల పని విధానాన్ని కొనసాగించే ప్రయత్నాలు ప్రారంభమైనవని తెలంగాణలో కూడా కొన్ని పరిశ్రమలలో 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చే కుట్రలు ప్రారంభించారని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగ్గ వేతనం ఇవ్వకపోగా పని గంటలు పెంచే మోడీ విధానాలు మోడీ విధానాలకు వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను కార్మికులు గుర్తించాలని కోరారు. ఈనెల 12 వ తారీఖున సార్వత్రిక సమ్మెతో కార్మికుల ఐక్యత చాటి చెప్పాలని ప్రతి కార్మికుడు సమ్మెలో పాల్గొనటమే కాకుండా భద్రాచలం పట్టణంలో జరిగే మహా ప్రదర్శనలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిసిసి హమాలి నాయకులు సుబ్రహ్మణ్యం శ్రీనివాస్ ప్రసాదు ముక్తేశ్వరరావు రవి బాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆశా డే సందర్భంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 03,**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలోని జగన్నాధపురం ఎంపీ బంజర మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆశా డే సందర్భంగా తనిఖీ చేయడం జరిగినది . జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గ్రామ ప్రజలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ శాశ్వత నిర్మాణం గురించి మాట్లాడడం జరిగినది. ఆషా డే సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ నమోదు ప్రభుత్వఆసుపత్రి లో కాన్పులు జరిపించాలని, సిజేరియన్లకు తావివ్వకూడాదు. గర్భిణీలను నమోదు చేసినప్పటి నుంచి కాన్పు అయ్యేంతవరకు వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి ,ప్రత్యేకంగా గుత్తి కోయ హ్యాబిటేషన్లలో ఈ కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టాలి .రికార్డులు సక్రమంగా నిర్వహించాలి .ఎం సి హెచ్ కార్డులు అర్హులందరికీ అందజేయాలని రక్తహీనత రాకుండా వారికి ఐరన్ మాత్రలు ఎప్పటికప్పుడు ఇస్తూ అవసరమైన వారిని ప్రభుత్వాసుపత్రికి తీసుకుని వెళ్లి వారికి రక్తం ఎక్కించాలని తెలియజేశారు అదే విధంగా గర్భిణీ స్త్రీలకు తల్లులకు విహెచ్ఎన్ డి నిర్వహించినప్పుడు వారికి తల్లిపాల ప్రాముఖ్యత మరియు వ్యాధి నిరోధక టీకాలు వ్యక్తిగత శుభ్రత చేతుల శుభ్రత గురించి కుటుంబ నియంత్రణ గురించి



కచ్చితంగా తెలియజేయాలని సూచించారు జిల్లాలో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతున్న లెప్రసీ నిర్మూలన కార్యక్రమంలో విజయవంతం చేయాలని ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంను కూడాపటిష్టంగా నిర్వహించాలని సూచించారు బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని కాలేజీలలో పాఠశాలలలో సమావేశాలను నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఆశలకు ఏఎన్ఎం లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆశాడే నందు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు

## జనవరి 31 ఒకే రోజు 4000 హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించిన ఘనత స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కే దక్కుతుంది.




**చెరుకు మహేష్.**

**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 3.**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆర్ హెచ్ గోల్డ్ క్లబ్ అండ్ ఎలైట్ ఏజెంట్ చెరుకు మహేష్ మీడియాతో మాట్లాడుతూ.

స్టార్ హెల్త్ పై వచ్చిన అపోహాలు నిజం కావు అని హెల్త్ ఇన్సూరెన్సులో అన్నిటికంటే నెంబర్ వన్ కంపెనీ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అని. దాదాపుగా 15500 మంది ఉద్యోగులను, 950 బ్రాంచ్ ఆఫీసులను, 8 లక్షల మంది ఏజెంట్లను కలిగి ఉన్న ఒకే ఒక ఆరోగ్య సంస్థ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్.ప్రజెంట్ గా ఒక్క జనవరి 31 ఒక్కటే రోజు 4000 పాలసీలు 8 కోట్ల విలువ గలిగిన పాలసీలు చేయించిన ఘనత స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కే దక్కుతుందని స్టార్ హెల్త్ ఇన్సూరెన్సు పై వచ్చిన ఆరోపణాలు అపోహ నమ్మవద్దని మీడియా ద్వారా మాట్లాడినారు.

## అప్పుల బాధతో, వ్యక్తి ఆత్మహత్య



**ఫిబ్రవరి 03 (సీ కే న్యూస్) చేగుంట /**అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన, పోతాను పల్లి గ్రామానికి చెందిన ఎర్ర శంకర్ తండ్రి మల్లయ్య, వయసు 42 సం. వృత్తి కూలి, శంకర్ గుండె సంబంధించిన వ్యాధి తో బాధపడుతూ ఆపరేషన్ నిమిత్తము ఐదు లక్షలు రూపాయలు అప్పుకాగా అట్టి అప్పు ఎలా తీర్చాలని తరచూ బాధపడుతూ సోమవారం, తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయంలో మృతిని భార్య ఎర్ర నిర్మల వయసు 35 సం. లు, వృత్తి వ్యవసాయం వారి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,

## ఘనంగా అసెంబ్లీ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 03,**కొత్తగూడెం నియోజకవర్గం స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను స్థానిక ప్రకాష్ స్టేడియం గ్రౌండ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, డి వై ఎస్ ఓ పరంధామ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎం ఈ ఓ కృష్ణయ్య, చుంచుపల్లి ఎం ఈ ఓ బాలాజీ, సుజాతనగర్ ఎంఈఓ లీల,కొత్తగూడెం ఎం ఈ ఓ మధురవాణి వివిధ క్లస్టర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు. ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నరేష్, డి వై ఎస్ ఓ ఆఫీస్ సిబ్బంది పులి. లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలను సక్రమంగా నిర్వహించారు. ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు అసెంబ్లీ స్థాయిలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి (డిస్ట్రిక్ట్ లెవల్) క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన 'శ్రీశ్రీశ్రీ సాతి భవాని'ల మహాజాతర...



- కన్నుల పండువగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన...
- భక్తిశ్రద్ధలతో భోగ్‌బండారో, హోమాలు...
- ఈనెల 9వ తేదీ వరకు కొనసాగనున్న మహాజాతర ఉత్సవం....
- మహాజాతరలో హిందూ సమాజం పాల్గొని విజయవంతం చేయాలి....
- బంజారాల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 03,**బంజారాల ఆరాధ్యదైవాలు అయిన శ్రీశ్రీశ్రీ సాతి భవాని అమ్మవార్ల మహాజాతర ఉత్సవం ఎంతో వైభవంగా ప్రారంభమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం బావోజీతండా గ్రామ పంచాయతీ, శేఖరంబంజర గ్రామంలోగల 'శ్రీ జగదాంబ మేరామా, సంత్ సేవాలాల్ మహరాజ్' దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం నుండి ఈనెల 9వ తేదీ వరకు వారం రోజులపాటు జరగనున్న మహాజాతర సందర్భంగా తొలిరోజు గుగులోత్ భీముడు నాయక్ సౌజన్యంతో అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా జరిగింది. బంజారాల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ మహాజాతరలో భాగంగా సాధు సంత్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, భోగ్‌బండారో, హోమాలు, అభిషేకాలు నిర్వహించి మత్రాల్ భవాని, మేరామా జగదంబ భవాని, జ్వాల్ప భవాని, తుల్జా భవాని, ద్వాలంగళ్ భవాని, హింగ్లా భవాని, కేంకాళి భవాని అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠాపన చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతోపాటు మహబూబాబాద్, ఖమ్మం, ములుగు జిల్లాల నుంచి సాధు సంత్‌లు, బంజారా ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ మహాజాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో కొలుచుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరునాయక్ మాట్లాడుతూ ప్రత్యేకమైన సంస్కృతి, భాష, ఆచారాలతో కూడిన బంజారా సమాజం తరతరాలుగా మంత్రాల్ భవానీ, కేంకాళి భవానీ, హింగ్లా భవానీ, మేరామా జగదాంబ భవానీ, తుల్జా భవానీ, జ్వాల్ప భవానీ, ద్వాలంగళ్ భవానీగా ప్రసిద్ధి చెందిన ఏడుగురు భవానీ దేవతలను పూజిస్తున్నట్లు చెప్పారు. అక్క చెల్లెల్లు అయిన ఈ ఏడుగురు దేవతలను కలిపి 'సాతి భవాని'గా పిలుచుకుంటారన్నారు. వీరిలో పెద్ద భవాని అయిన తుల్జ భవాని యావత్ హిందూ సమాజంచే శక్తిపీఠంగా విరాలజిల్లుతూ పూజలందుకుంటున్నారు. ఛత్రపతి శివాజి మహారాజ్ కాలంలో ఆయనకు తుల్జభవాని అమ్మవారు స్వయంగా ఖడ్గం అందించారని, ఆ ఖడ్గం ద్వారా ఛత్రపతి శివాజి అనేక యుద్ధాల్లో విజయం సాధించినట్లు చరిత్ర చెబుతుందని గుర్తుచేశారు. బంజారాల సంస్కృతి, సంప్రదాయాలలో అంతర్భాగంగా ఉన్న ఏడుగురు దేవతలను ఉత్తరభారతదేశంలోని గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పూజిస్తూ ఆయా దేవతల కరుణాకటాక్షాలను పొందుతారని చెప్పారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఏడుగురు అమ్మవార్లను ఒకేచోట ప్రతిష్ఠించి పూజించి మహాజాతర నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ మహాజాతరకు బంజారాలతోపాటు హిందూ సమాజం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి గణేష్ మహారాజ్, సాధువులు తేజావత్ రాములు, సురేష్, రమేష్, బాలు, శంకర్, రాందాస్, రాంపాల్, చంద్రకళ, నీలా, సోమ్లా, సక్రు, జేఏసీ ప్రధాన కార్యదర్శులు ధారావత్ కాన్షిరామ్, గుగులోతు కేశవ్, బానోత్ మోహన్, బాలకృష్ణ, బాబూలాల్, గుగులోతు బద్రు, గోబ్రియా, నూనావత్ రవి, హనుమంతు, జాటోత్ భరత్, గుగులోత్ చందర్, విష్ణు, నరేష్, చంటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరాలి

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- అభ్యర్థులకు బి ఫారాలు అందజేత .




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 03,**కొత్తగూడెం కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగరాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికలకు సంబందించి బరిలో ఉన్న అభ్యర్థులకు స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయంలో ఆయన మంగళవారం బి ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈనెల 11న జరగనున్న కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ తన అభ్యర్థులను ప్రకటించిందని, టిడిపి, ప్రజా సంఘాల మద్దతుతో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ప్రజాక్షేత్రంలోకి వెళుతుందని చెప్పారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పూర్తిగా పార్టీ కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగానే కొత్తగూడెం కార్పోరేషన్ వ్యాప్తంగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యమంత్రి, మంత్రులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నామనే భావన వద్దని, స్థానిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాల్లో భాగంగానే ఈ నిర్ణయానికి వచ్చామన్నారు. గత రెండేళ్లలో కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు జరిగిందని, మారుమూల ప్రాంతాల్లో సైతం మౌళిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేని కృషి చేశామని, ఎన్నడూ జరగని అభివృద్ధి కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగిందని, అనుక్షణం ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నామని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటుతో పాల్వంచ పరిధిలో 25నం. తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంత అభివృద్ధి శరవేగం కానుందన్నారు. కార్పోరేషన్ కాకుండా ఆనే శక్తులు కుట్రలు పన్నాయని, వారి కట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేస్తూ తామిచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం అనతికాలంలోనే కొత్తగూడెం కార్పోరేషను ప్రకటించిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, సిపిఐ అభ్యర్థులు గెలవడం ద్వారా కొత్తగూడెం కార్పోరేషన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుపోనుందని, కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగిరేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఆశ వర్కర్ల సమ్మె నోటీస్ (CITU)...... CITUమండల కన్వీనర్ గడ్డం రమణారావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఈనెల 12న జరగనున్న ఒకరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్( సిఐటియు) పాల్గొంటుందని తెలియజేస్తూ ఈరోజు స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ డాక్టర్ ఆల్తాఫ్ కు సమ్మె నోటీస్ ఇచ్చారు, అక్కడ ఉన్న ఆశ వర్కర్లతో మండల కార్యదర్శి గడ్డం రమణారావు మాట్లాడుతూ సమ్మెలో ఎందుకు పాల్గొనాలి అని దాని గురించి వివరిస్తూ నాలుగు లేబర్ కోడ్ నిబంధనలను రద్దు చేయాలి ఆశ వర్కర్లకు కార్మిక సంఘ హక్కులను గుర్తించాలి, ఆశ వర్కర్లను స్వచ్ఛంద సేవకులకు కాకుండా రెగ్యులర్ వర్కర్ గా గుర్తించి 45, 46 వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సును అమలు చేయాలి, స్కీం కార్మికుల కోసం పై కమిషన్ నియమించాలి అదేవిధంగా రెగ్యులర్ చేసి నెలకు 26000 స్థిర వేతనం మరియు 10000 పెన్షన్ చెల్లించాలి పని గంటలు 8 గంటలకు పరిమితం చేయాలి, పని భారాన్ని తగ్గించాలి,ఆశ వర్కర్లకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు కల్పించాలి,దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులు అమలకు తేవాలి. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 20 రోజులు,క్యాజువల్ సెలవులు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ప్రకటించే వరకు పదవి విరమణ ఉండరాదు,ఆశ వర్కర్లను ఏఎన్ఎం పోస్టులో పదోన్నతి కల్పించాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జిల్లా కమిటీ సభ్యురాలు కొప్పెర కమల, సుజాత, మంజుల, దేవమ్మ, రాంబాయి తదితరులు పాల్గొన్నారు

# భట్టి విక్రమార్క ని సన్మానించిన చింతకాని మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి :**ప్రొద్దుటూరు టు నేరడ గ్రామానికి అర్ అండ్ బి రోడ్డును మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా మధిరలోని బట్టి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య నేరడ గ్రామ సర్పంచ్ శ్రీ దూసరి నేతాజీ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ మడిపల్లి భాస్కర్ శ్రీ చల్లా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు


## సర్పంచ్ ఆధ్వర్యంలో డ్రైనేజ్ కాలువలు శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలోని స్థానిక ఏడవ వార్డులో డ్రైనేజ్ కాలువలు అధ్వాన్యంగా మారాయి నిత్యం దుర్వాసన వ్యాపించి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి రోడ్ల ఇరువైపులావ్యర్థాల ప్లాస్టిక్ మరియు ఇతర ఘన వ్యర్థాలను కాలువల్లో పేరుకుపోయి ఉన్నాయి అక్కడక్కడ సంపు నీరు నిల్వ ఉన్నాయి ఇది గమనించిన గ్రామ సర్పంచ్ వెంటనే స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందితో డ్రైనేజీ కాలువలు వెంటనే శుభ్రం చేపించినారు. పలువురు గ్రామ సర్పంచును అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గోగుల నరసింహారావు, చాపల మడుగు ఏసు, ఐతం పెద్ద మల్లయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గట్టాయిగూడెం ఒడ్డుగూడెం 38వ డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అభ్యర్థి బత్తుల మధుచందు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 03,**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, మాజీ ప్రభుత్వవిఫ్ పినపాక మాజీ శాసనసభ్యులు రేగాకాంతారావు, మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే కొత్తగూడెం నియోజకవర్గం వనమా వెంకటేశ్వరరావు వారి ఆశీస్సులు సహకారంతో పాల్వంచ మండల పరిధిలో 38వ డివిజన్ అభ్యర్థిగా బత్తుల మధుచంద్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా టీచర్స్ కాలనీ, గట్టాయగూడెం, ఒడ్డుగూడెం, పోటీ చేస్తున్న విద్యావంతుడు బిటీచ్ వరకు విద్యను అభ్యసించి ప్రజల శ్రామికుడు నేనున్నానంటూ ప్రజ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటూ ఆపద వస్తే అండగా ఉంటానంటూ ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు భరోసా కల్పించే ఏకైక వ్యక్తి బత్తుల మధు చందు 38వ డివిజన్ నుండి టీచర్స్ కాలనీ




గట్టాయిగూడెం బొడ్డుగూడెం గ్రామ ప్రజలను కోరుకుంటున్నాను అన్నారు పలు గ్రామాల్లో సమస్యలు విద్యుత్, నీటి సమస్యలు, మురికి కాలువలు, పలు సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్‌లపై మండిపడ్డ ఆశా వర్కర్ల యూనియన్

- ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలని ఆశా వర్కర్ల పిలుపు



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు ఫిబ్రవరి 3 2026:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏన్కూర్ మండల ఆశా వర్కర్ల యూనియన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు మండల కమిటీ ప్రతినిధులు స్థానిక ప్రభుత్వ వైద్యాధికారికి సమ్మె నోటీసును అందజేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు సంవత్సరాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను తగ్గించేలా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కోడ్‌ల వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతన హామీలు, సంక్షేమ ప్రయోజనాలు తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని, కార్మికులు, రైతులు, అసంఘటిత రంగ కార్మికుల ప్రయోజనాలను విస్మరించిందని ఆరోపించారు. దేశంలోని కార్మిక వర్గం మొత్తం ఐక్యంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రజిత, రజిని, లక్ష్మీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- టీఎస్ యూటీఎఫ్ పిలుపు



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు ఫిబ్రవరి 3 2026:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

మంగళవారం ఏన్కూర్ మండల కేంద్రంలోని మూలపోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు బి. రామ్ చంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. అలాగే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని సూచించారు.

జాతీయ విద్యా విధానం అమలుతో ప్రభుత్వ పాఠశాలలు మరియు ఉపాధ్యాయులపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొంటూ, ఆ విధానాన్ని రద్దు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనాలు చెల్లించడంతో పాటు, పాఠశాలల విలీనాన్ని నిలిపివేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎం. పుల్లయ్య, శ్రీదేవి, జర్పల పుల్లయ్య, నరసింహారావు, హెచ్‌ఎం జి. నాగరాజు, బి. రవి, శ్యామల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అండర్--17 హాకీకి భద్రాచలం యువ క్రీడాకారిణి ఎంపిక.

**అండర్--17 జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన తడికల భవిత...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 03:**భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన తడికల భవిత నేషనల్ అండర్--17 హాకీ జట్టుకు ఎంపిక కావడం అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భవితను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. క్రీడల్లో మరిన్ని విజయాలకు భరోసా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తడికల భవిత క్రీడల పట్ల చూపుతున్న ఆసక్తి అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, క్రీడాకారిణిగా ఎదగడానికి అన్ని విధాలా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పాల్గొన్న నాయకులు / ప్రజాప్రతినిధులు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యకు చెక్ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు..


కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సి కే న్యూస్ హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్‌బ్యాంక్ కాలనీలో కొంతకాలంగా వేధిస్తున్న లో వోల్టేజ్ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. విద్యుత్ సరఫరా సరిగా లేక ఫ్యాన్లు, మోటార్లు పనిచేయకపోవడం, ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతినడం వంటి సమస్యలతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను స్థానికులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగానే ఆయన వెంటనే స్పందించారు. విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన కార్పొరేటర్, శాశ్వత పరిష్కారంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీలో విద్యుత్ సరఫరా గణనీయంగా మెరుగుపడి వోల్టేజ్ సమస్య పూర్తిగా తగ్గింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారమే తమ ప్రధాన బాధ్యత అని, ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ఖాదర్ అలీ, లైన్‌మ్యాన్ అశోక్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బీజేవైఎం అధ్యక్షుడు అఖిలేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు రిపోర్టులు ఇచ్చిన విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు జరిమానా...

గర్భిణి ఫిర్యాదుపై వినియోగదారుల కమిషన్ కీలక తీర్పు..




హైదరాబాద్, ఫిబ్రవరి 03, సి కే న్యూస్ గర్భిణి మహిళకు తప్పుడు వైద్య రిపోర్టులు అందించి నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలోని విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. బాధితురాలికి రూ.2 లక్షల పరిహారం, రూ.20 వేల కేసు ఖర్చులు, పరీక్ష ఫీజు రూ.1,700 చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. భార్గవి అనే గర్భిణి మహిళ తన గైనకాలజిస్ట్ సూచన మేరకు ఎన్‌టీ స్కాన్ కోసం విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆశ్రయించింది. స్కాన్ అనంతరం అన్నీ సాధారణంగానే ఉన్నాయని సిబ్బంది ఆమెకు రిపోర్టు ఇచ్చారు. అయితే రిపోర్టుపై అనుమానం కలగడంతో మరో డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పరీక్షలు చేయించుకోగా, కడుపులోని శిశువు మెడపై 11 ఎంఎం సిస్ట్ ఉన్నట్లు తేలింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన భార్గవి, విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ తప్పుడు రిపోర్టులు ఇచ్చిందంటూ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ రిపోర్టులను నమ్ముకుని ముందుకు వెళ్లి ఉంటే తల్లీబిడ్డల ప్రాణాలకు ప్రమాదం జరిగేదని, వైద్యుల సూచన మేరకు గర్భం తొలగించుకోవాల్సి వచ్చిందని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. వాదనలు పరిశీలించిన కమిషన్, వైద్య నిర్లక్ష్యంతోనే తప్పుడు రిపోర్టులు ఇచ్చారని నిర్ధారించింది. దీంతో బాధితురాలికి న్యాయం చేయాలంటూ విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌పై పరిహారం విధిస్తూ కీలక తీర్పు వెలువరించింది.

## చండీశ్వర్ యూత్‌కు జెర్సీల స్పాన్సర్‌షిప్...



రంగారెడ్డి జిల్లా, మంచాల, ఫిబ్రవరి 03 సి కే న్యూస్ ఆరుట్ల గ్రామంలోని చండీశ్వర్ యూత్ సభ్యులు 110 మందికి జెర్సీలను స్పాన్సర్ చేస్తూ రావుల మహేష్ ముందుకొచ్చారు. గ్రామ యువత క్రీడా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలనే ఉద్దేశంతో ఆయన ఈ సహకారం అందించారని యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చండీశ్వర్ యూత్ సభ్యులు రావుల మహేష్‌ను అభినందించి సత్కరించారు. యువతకు ఇటువంటి సహకారం ఎంతో ప్రోత్సాహకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చండీశ్వర్ యూత్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ప్రచార హోరు.. కాంగ్రెస్ జోరు!

ఏదులాపురంలో 'హస్తం' దూకుడు.. ఇంటింటికీ పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రశ్రేణి శ్రేణులు సుడిగాలి పర్యటనలతో దూసుకుపోతున్నాయి. మంగళవారం సాయంత్రం 18, 19 వార్డుల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమం రాజకీయ వేడిని రాజేసింది. ?

రోడ్ షోకు అపూర్వ స్పందన

ముఖ్య నేత పొంగులేటి ప్రసాద్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. 18వ వార్డు అభ్యర్థిని పందూరి అరుణ, 19వ వార్డు అభ్యర్థిని మాలాది శిరీష గెలుపును ఆకాంక్షిస్తూ బారుగూడెం, గొల్లగూడెం ప్రాంతాల్లో ప్రసాద్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు.

సంక్షేమ పథకాలే విజయ సూత్రం

గడప గడపకూ వెళ్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండేళ్లలోనే పేదలకు అండగా నిలిచే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, అదే స్ఫూర్తితో మున్సిపాలిటీని తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

పట్టణ ప్రగతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే పట్టణ ప్రగతి మరింత వేగవంతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు.



విజయీభవ.. కార్యకర్తల ధీమా

ప్రచారంలో భాగంగా యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు. ఈ ప్రచార జోరు చూస్తుంటే ఏదులాపురంలో హస్తం జెండా ఎగరడం ఖాయమని పార్టీ కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ప్రాథమిక పాఠశాలలో తనిఖీలు చేసిన గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య




సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి :ప్రొద్దుటూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఈ రోజు ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ గుర్రం చిట్టి మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య చింతకాని మండల ఎంఈఓ ఎస్ రామారావు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల అభివృద్ధి పరిశుభ్రత పిల్లలకు బోధిస్తున్న విద్యా విధానం పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం జరుగుతున్న తీరు పాఠశాల ప్రాంగణమంతా కలియదిరిగి ఉపాధ్యాయులను అడిగి ఆరా తీసినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సైదులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ మాజీ సర్పంచ్ తుడుం రాజేష్ చల్లా నవీన్ తదితరులు పాల్గొన్నారు

## జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ కేశవ కి శ్రీ సాయి భారత వైద్య సేవా సామ్రాట్ ఉత్తమ జాతీయ సేవా పురస్కారం -- మరియు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి మోటివేషన్ పుస్తకాల పంపిణీ

సికె న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా చిలకలూరిపేట లోని ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలు పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న మున్సిపల్ హైస్కూల్లో 8 9 10 వ తరగతి చదివే విద్యార్థులకు రాబోయే పబ్లిక్ ఎగ్జామినేషన్స్ దృష్టిలో ఉంచుకొని విద్యార్థులందరికీ పరీక్షా సామాగ్రి మోటివేషన్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఒంగోలు పట్టణంలో ప్రముఖ వైద్య నిపుణులు అమృత హాస్పిటల్ అధినేత డాక్టర్ వల్లభాపురపు కేశవ విచ్చేయడం జరిగింది, వారికి ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం గత 30 సంవత్సరములుగా ఒంగోలు పట్టణంలో ఎంతోమంది రోగులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది ఎన్నో సక్సెస్ హార్ట్ ఆపరేషన్లు నిర్వహించి వైద్యో నారాయణో హరిహి అనే సూక్తిని నిజం చేస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న డాక్టర్ వల్లభాపురపు కేశవ్ కి శ్రీ సాయి భారత వైద్య సేవా సామ్రాట్ ఉత్తమ జాతీయ సేవా పురస్కారం 2026 ను అందజేయడం జరిగింది, ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా టైమును సద్వినియోగం చేసుకోవాలని మంచి క్రమశిక్షణ కలిగి స్కూల్ కి సమాజానికి మంచి పేరు తేవాలని జయ జయ సాయి ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు అద్భుతమని ఎటువంటి లాభా పేక్ష లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శ మార్గంగా నిలుస్తున్న వారికి అభినందనలు తెలియజేశారు, అనంతరం విద్యార్థులకు వారి చేతుల మీదుగా పెన్నులు , ప్యాడ్లు, మొదటి ర్యాంకు 100 సూత్రాలు అనే మోటివేషన్ పుస్తకం అందజేశారు అనంతరం ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ గత 14 సంవత్సరములుగా సమాజంలో ఎన్నో ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు చిలకలూరిపేట పట్టణ ప్రజల సహాయ సహకారాలు చేస్తున్నామని దానిలో భాగంగా పద్నాలుగు సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వివిధ స్కూళ్లలో అందజేస్తున్నామని ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న , ఈ కార్యక్రమంలో ఒంగోలు పట్టణ పుర ప్రముఖులు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు ఒంగోలు విశ్వబ్రాహ్మణ నగర కమిటీ అధ్యక్షులు కీనెల శ్రీనివాస ఆచారి , కందుకూరి పూర్ణచంద్రరావు రాచకుళ్ళ రవి , తేనెల సప్తగిరి శేఖర్ తదితర పుర ప్రముఖులు పాల్గొని విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసి విద్యార్థులందరూ మొదటి ర్యాంకులు ఉత్తీర్ణులు అవ్వాలని వారికి ఆశీస్సులు అందజేశారు.






## వివేకానంద నగర్ కాలనీలో విద్యుత్ సమస్యపై తక్షణ చర్యలు..




టిజిఎస్పిడిసిఎల్ అధికారుల తనిఖీ -- కార్పొరేటర్ హామీ...

రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సి కే న్యూస్ గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పునాది ప్రమాదకర స్థితిలో ఉందని కాలనీవాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి కి ఇటీవల ఫిర్యాదు చేశారు. కాలనీవాసుల సమస్యపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ ఆదేశాల మేరకు టిజిఎస్పిడిసిఎల్ అధికారులు కాలనీలో పర్యటించి, ట్రాన్స్ఫార్మర్ పునాది పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యుత్ సమస్యలను గమనించి, కాలనీవాసులతో మాట్లాడారు.

సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్న కార్పొరేటర్ శ్రీ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి ట్రాన్స్ఫార్మర్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్పిడిసిఎల్ సరూర్నగర్ ఏడిఈ, ఎఈ ప్రీతీ, వివేకానంద నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాతో ట్రేడ్ డీల్.. క్లారిటీ ఇచ్చిన కేంద్రం




అమెరికాతో భారత్ ట్రేడ్ డీల్ విజయవంతంగా పూర్తిచేయడంతో.. ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ ట్రేడ్ డీల్ పై క్లారిటీ ఇచ్చింది. నిషేధిత దేశాల నుంచి భారత్ ముడిచమురును కొనుగోలు చేయదని స్పష్టం చేసింది. ఈ ఒప్పందంలో భాగంగా వెనిజులాతో సహా ఆంక్షలు లేని దేశాల నుంచి ధరల ఆధారంగా భారత్ ముడి చమురును కొనుగోలు చేస్తూనే ఉంటుందని కూడా తెలిపింది. వెనిజులాపై ఆంక్షలున్న సమయంలో అక్కడి నుంచి ముడిచమురును కొనుగోలు చేయలేదని గుర్తు చేసింది. ఇప్పుడు ఆ ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో మళ్లీ ముడిచమురు కొనుగోలను ప్రారంభిస్తామని కేంద్రం వెల్లడించింది. ఇంధన కొనుగోళ్లలో ఎప్పటికీ ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అలాగే దేశ రైతుల ప్రయోజనాల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని వెల్లడించింది. దేశ వ్యవసాయం, పాడిశ్రమలను కాపాడుకుంటామని, అది తమ బాధ్యత అని కేంద్రం పేర్కొంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం దేశ రైతుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించదని కేంద్ర ప్రభుత్వ ఉన్నత వర్గాలు వెల్లడించాయి. భారత్ - అమెరికా ట్రేడ్ డీల్ ద్వార్ ద్వైపాక్షిక వాణిజ్యం భవిష్యత్తులో లక్ష్యంగా పెట్టుకున్న 500 బిలియన్ డాలర్ల స్థాయికి చేరే అవకాశం ఉన్నట్లు కేంద్ర వర్గాలు వెల్లడించాయి. అమెరికాతో భారత్ ఆర్థిక సంబంధాలను ఎప్పుకప్పుడు బలోపేతం చేస్తూనే ఉంటుందని, దేశీయ ప్రయోజనాలను కాపాడుకోవడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నాయి. ట్రేడ్ డీల్ అమలు విధానాన్ని త్వరలోనే పూర్తి వివరాలతో వెల్లడిస్తామని కేంద్రవర్గాలు తెలిపాయి.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. రాజ్యసభలో జేపీ నడ్డా కీలక ప్రకటన



గత 9 నెలలుగా నెలకొన్న వివాదానికి తెరదించుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎక్స్ వేదిక సంచలన ప్రకటన చేశారు. భారత్-అమెరికా మధ్య ట్రేడ్ ఒప్పందం కుదిరిందని, భారత్ నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే వస్తువులపై 18 శాతం టారిఫ్స్ మాత్రమే విధిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో భారత, అమెరికా వ్యాపార వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా.. భారత పార్లమెంట్‌లో మాత్రం ప్రతిపక్షాల నిరసనకు దారి తీసింది. భారత్- అమెరికా మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి, రాజ్యసభ పక్ష నేత జేపీ నడ్డా రాజ్యసభ వేదికగా స్పందించారు. ఈ ఒప్పందానికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే ఉభయ సభల్లోనూ సుమోటో ప్రకటన చేయడమే కాకుండా, దానిపై సమగ్ర చర్చకు కూడా సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. సాయంత్రం తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల తగ్గింపు గురించి, ప్రధాని మోడీని తన 'నిజమైన మిత్రుడు' అని పేర్కొంటూ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్లను నడ్డా ప్రస్తావించారు. దీనికి ప్రతిస్పందనగా ప్రధాని మోడీ కూడా ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, వాణిజ్య సంబంధాల బలోపేతం పై ట్వీట్ చేశారని ఆయన సభకు వివరించారు. ప్రభుత్వం అన్ని వివరాలను బహిర్గతం చేయడానికి, చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్, ఇండి కూటమి సభ్యులు సభలో ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా జేపీ నడ్డా విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు వారి నిరాశను ప్రతిబింబిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే ఒప్పందంలోని ప్రతి చిన్న అంశాన్ని ప్రభుత్వం నేడు సభ ముందు ఉంచుతుందని, కాబట్టి ప్రతిపక్షాలు సహకరించాలని ఆయన కోరారు.

## వాట్సాప్‌కు సుప్రీంకోర్టు వార్నింగ్




దిగ్గజ టెక్ సంస్థ మెటాపై (ఓవబిజీ) సుప్రీంకోర్టు సీరియస్ అయింది. భారత చట్టాలను పాటించకపోతే దేశం విడిచి వెళ్లిపోవచ్చంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. వాట్సాప్ గోప్యతా విధానంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వాట్సాప్ మాతృసంస్థ మెటాను సీజేఐ జస్టిస్ సూర్యాకాంత్ తీవ్రంగా హెచ్చరించారు.' మా దేశ ప్రజల గోప్యతతో మీరు ఆటలాడలేరు. మా డేటాలో సింగిల్ డిజిట్ కూడా పంచుకునేందుకు మేము అనుమతించమని స్పష్టం చేశారు. భారత చట్టాలను పాటించడం ఇష్టం లేకపోతే ఈ దేశం విడిచిపెట్టవచ్చని సీరియస్ కామెంట్స్ చేశారు. వాట్సాప్ 2021 గోప్యతా విధాన నవీకరణను పరిశీలిస్తూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (అఅఎ) నవంబర్ 2024లో జారీ చేసిన ఉత్తర్వుల నుండి ఈ వివాదం తలెత్తింది. మార్కెట్‌లో తన ఆధిపత్యాన్ని ఉపయోగించి వినియోగదారులను కొత్త గోప్యతా విధానాన్ని తప్పనిసరిగా అంగీకరించేలా వాట్సాప్ ఒత్తిడి తీసుకువచ్చిందని సీసీఐ పేర్కొంది. వాట్సాప్ మెసేజింగ్ సేవలను కొనసాగించాలంటే మెటా ఇతర ప్లాట్‌ఫార్మ్‌లతో డేటా పంచుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందేనని వినియోగదారులకు తెలిపిందని సీసీఐ ఆక్షేపించింది. ఈ చర్య పోటీ చట్టానికి విరుద్ధమని భావించి రూ.213 కోట్ల జరిమానా విధిస్తూ ఆదేశించింది. ఈ ఉత్తర్వును మెటా, వాట్సాప్ 2025 జనవరిలో సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. 2025 నవంబర్‌లో న్యాయ ట్రైబ్యునల్ వాట్సాప్ డేటా షేరింగ్‌పై ఐదేళ్ల నిషేధాన్ని రద్దు చేసింది. అయితే రూ.213 కోట్ల జరిమానాను మాత్రం యథాతథంగా ఉంచింది.

# దేశీయ కరెన్సీ సరికొత్త జోరు.. భారీగా పెరిగిన రూపాయి విలువ



అంతర్జాతీయ మార్కెట్లో ఒడిదుడుకులు, డాలర్ బలపడటం వంటి కారణాలతో కొంత కాలంగా నెల చూపులు చూసిన రూపాయి విలువ ఈ రోజు భారీగా పెరిగింది. భారత్ -అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశీయ కరెన్సీకి కొత్త ఊపిరి పోసింది. మంగళవారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 119 పైసలు పెరిగి 90.30 వద్ద స్థిరపడింది. అమెరికా విధిస్తున్న సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి 90.30 వద్ద ప్రారంభమైంది. ఇది సోమవారం నాటి ముగింపు (91.49) కంటే 119 పైసలు ఎక్కువ. సుంకాల తగ్గింపుతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ బలోపేతం కావడంతో, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తిరిగి భారతీయ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. ఈ సానుకూల వార్తతో దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా భారీ లాభాల్లో ఉన్నాయి. సెన్సెక్స్ 2,138 పాయింట్లు (2.62%), నిఫ్టీ 607 పాయింట్లు (2.42%) మేర పెరగడంతో రూపాయి విలువ కూడా పెరుగుతున్నట్లు అంచనా వేస్తున్నారు. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులపై ఫిన్రెక్స్ ట్రెజరీ అడ్వైజర్స్ ఎల్‌ఎల్పి గ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలీ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గడం భారతీయ ఎగుమతిదారులకు అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ఆధిక్యాన్ని అందిస్తుంది" అని తెలిపారు. దాదాపు 9 నెలల నిరీక్షణ తర్వాత వచ్చిన ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# భారత్‌పై యూఎస్ సుంకాల తగ్గింపు భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు




భారత ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై విధిస్తున్న సుంకాలను భారీగా తగ్గిస్తూ చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిపిన చర్చల అనంతరం, భారత్‌ను తన గొప్ప స్నేహితుడుగా అభివర్ణిస్తూ ట్రంప్ ఈ డీల్‌ను ఖరారు చేశారు. ఈ పరిణామంతో ఇవాళ భారత స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా రాకెట్‌లా దూసుకుపోయాయి. ట్రంప్ ప్రకటనతో ఇన్వెస్టర్లలో నూతనోత్సాహం నెలకొంది. దీంతో సెన్సెక్స్ ఏకంగా 2,500 పాయింట్లకు పైగా లాభపడి రికార్డు సృష్టించింది. మరోవైపు నిఫ్టీ దాదాపు 760 పాయింట్లకు పైగా ఎగబాకింది. అదేవిధంగా అమెరికాకు ఎగుమతులు చేసే ఎ సర్వీసెస్, ఫార్మా, టెక్స్‌టైల్స్, జెమ్స్, జ్యువెలరీ ఆటోమొబైల్ రంగాల షేర్లు భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. ముఖ్యంగా ఎగుమతిదారుల మధ్య పోటీ పెరగడం వల్ల కార్పొరేట్ ఆదాయాలు వృద్ధి చెందుతాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. కాగా, గతంలో భారత్‌పై 25 శాతంగా సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లుగా అమెరికా ప్రకటించింది. అదేవిధంగా రష్యా నుంచి చమురు కొనుగోళ్ల కారణంగా గతంలో విధించిన అదనపు 25 శాతం శిక్షాత్మక సుంకాన్ని అమెరికా పూర్తిగా తొలగించింది. దీంతో ఎఫెక్టివ్ టారిఫ్ 50 శాతం నుంచి 18 శాతానికి పడిపోయింది. భారత్ ఇకపై రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేసి, అమెరికా, వెనిజులా నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకోవడానికి అంగీకరించింది. అదేవిధంగా అమెరికా వస్తువులపై భారత్ విధిస్తున్న సుంకాలను కూడా భవిష్యత్తులో జీరోకు తగ్గించేలా రెండు దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి.

# అవయవ మార్పిడిలో భారత వైద్య విప్లవం

ఆధునిక భారత వైద్య చరిత్రలో అవయవ మార్పిడి శాస్త్రం ఒక విప్లవాత్మక మలుపు తిరిగిన ఘట్టంగా నిలిచింది. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులతో బాధపడే లక్షలాది రోగులకు కొత్త జీవనావకాశాలను కల్పించిన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స రంగంలో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిన మహోన్నత వైద్య శాస్త్రవేత్తల్లో డాక్టర్ రాజ్‌వీర్ సింగ్ యాదవ్ అగ్రగణ్యుడు. ఆయన చేసిన కృషి కేవలం ఒక శస్త్రచికిత్స విజయానికి పరిమితం కాకుండా, భారత వైద్య విజ్ఞానాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన చారిత్రక అధ్యాయంగా నిలుస్తుంది. ఆర్. వి. ఎస్. యాదవ్ 1937 జూలై 27న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బదౌన్ జిల్లా నౌలిహరనాథ్పూర్ గ్రామంలో జన్మించారు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, విద్య పట్ల అపారమైన ఆసక్తి, మానవ సేవ పట్ల గాఢమైన నిబద్ధత ఆయన జీవిత దిశను నిర్ణయించాయి. లక్నో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మక కింగ్ జార్జ్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించిన ఆయన 1961లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, 1964లో ఎంఎస్ (సర్జరీ) పట్టాను పొందారు. శస్త్ర చికిత్సలో ప్రావీణ్యం సాధించాలన్న ఆకాంక్షతో అంతర్జాతీయ స్థాయిలో మరింత శిక్షణ పొందిన ఆయన 1974లో ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఐసిఎస్ (జనరల్ సర్జరీ), 1977లో అమెరికన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ నుంచి ఎఫ్ఎసిఎస్ (సాధారణ శస్త్రచికిత్స) వంటి ప్రతిష్ఠాత్మక గౌరవాలను అందుకున్నారు. వైద్య వృత్తిలో ప్రారంభ దశ నుంచే యాదవ్ సంప్రదాయ శస్త్రచికిత్సలకు మాత్రమే పరిమితం కాకుండా, అప్పటివరకు భారతదేశంలో అరుదుగా చర్చకు వచ్చిన అవయవ మార్పిడి శాస్త్రంపై దృష్టి సారించారు. మూత్రపిండాల వైఫల్యం కారణంగా ప్రతీ ఏడాది వేలాది మంది రోగులు ప్రాణాలు కోల్పోతున్న వాస్తవం ఆయనను తీవ్రంగా కలిచివేసింది. డయాలిసిస్ వంటి చికిత్సలు తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తుండగా, శాశ్వత పరిష్కారంగా కిడ్నీ మార్పిడి అవసరమని ఆయన స్పష్టంగా గ్రహించారు. అయితే అప్పటి భారత వైద్య వ్యవస్థలో సాంకేతిక పరిమితులు, శిక్షణా లోపాలు, నైతిక సందేహాలు ఈ రంగ అభివృద్ధికి ప్రధాన అడ్డంకులుగా నిలిచాయి. ఈ పరిస్థితుల మధ్యనే 1973లో చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్)లో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ భారతదేశంలో మొట్టమొదటి విజయవంతమైన మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. ఇది భారత వైద్య

చరిత్రలో ఒక మైలురాయి. అప్పటివరకు విదేశీ వైద్య సంస్థలకే పరిమితమైన ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను దేశీయ స్థాయిలో సాధించడం ద్వారా ఆయన లక్షలాది భారతీయులకు ఆశాజ్యోతిని వెలిగించారు. ఈ విజయం భారతదేశంలో అవయవ మార్పిడి కార్యక్రమాలకు పునాది వేసింది. కిడ్నీ మార్పిడిలో సాధించిన విజయంతో యాదవ్ అక్కడితో ఆగలేదు. మూత్రపిండాల సంబంధిత జన్యు లోపాలతో గర్భస్థ శిశువులు ఎదుర్కొనే సమస్యలపై ఆయన దృష్టి మరింత కేంద్రీకృతమైంది. ఐ గర్భంలోనే కిడ్నీలు సరిగా అభివృద్ధి చెందకపోవడం, జన్మించిన వెంటనే తీవ్రమైన మూత్రపిండ వైఫల్యానికి దారితీసే పరిస్థితులు అనేక కుటుంబాలను విషాదంలో ముంచుతున్నాయి. ఈ సమస్యలకు పుట్టిన తర్వాత చేసే చికిత్సలు పరిమిత ఫలితాలే ఇస్తున్నాయని గ్రహించిన యాదవ్, గర్భస్థ దశలోనే శస్త్రచికిత్స ద్వారా జోక్యం చేసుకునే అవకాశాలను పరిశీలించడం ప్రారంభించారు. ఇదే సందర్భంలో ఆయన చేసిన పరిశోధనలు మూత్ర పిండ మార్పిడీ లేదా ఫీటల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అనే విప్లవాత్మక భావనకు దారి తీశాయి. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం అనేది అత్యంత సున్నితమైన ప్రక్రియ. ఇది కేవలం శస్త్ర నైపుణ్యమే కాకుండా భ్రూణ విజ్ఞానం, ఇమ్యూనాలజీ, జన్యు వైద్య శాస్త్రం, ప్రసూతి వైద్యం వంటి అనేక విభాగాల సమన్వయాన్ని కోరుతుంది. యాదవ్ ఈ అన్ని రంగాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాస్త్రీయంగా సాధ్యమైన మార్గాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. మూత్ర పిండ మార్పిడీ శస్త్రచికిత్స లక్ష్యం గర్భంలోనే శిశువు మూత్రపిండాల పనితీరును ప్రారంభించడం లేదా కనీసం ప్రాణాపాయ స్థితిని నివారించడం. పుట్టిన వెంటనే డయాలిసిస్ వంటి కఠిన చికిత్సలకు లోనవ్వాల్సిన పరిస్థితిని తగ్గించడం, శిశువు సాధారణ శారీరక అభివృద్ధికి అవకాశం కల్పించడం ఈ విధానంతో సాధ్యమవుతుందని ఆయన పరిశోధనలు సూచించాయి. ఈ ఆలోచన అప్పటి వైద్య ప్రపంచంలో విస్తృత చర్చకు దారితీసింది. యాదవ్ చేసిన కృషిలో మరో ముఖ్యమైన అంశం వైద్య నైతికత. గర్భస్థ శిశువుపై శస్త్రచికిత్స చేయడం తల్లి ఆరోగ్యం, శిశువు భవిష్యత్తు వంటి అంశాలతో ముడిపడి ఉన్న సున్నితమైన విషయం. అందువల్ల చికిత్స ప్రయోజనాలు, ప్రమాదాలు, విజయావకాశాలను శాస్త్రీయంగా అంచనా వేసిన తర్వాత మాత్రమే ఈ విధానాలను అనుసరించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ బాధ్యతాయుత దృక్పథమే ఆయనను కేవలం శస్త్రచికిత్స నిపుణుడిగా కాకుండా మానవతా విలువలతో కూడిన వైద్య శాస్త్రవేత్తగా నిలిపింది. డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ చేసిన సేవలకు గుర్తింపుగా 1982లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆయన భారతదేశంలో మొదటి మూత్రపిండ మార్పిడి శస్త్రవైద్యుడిగా ఈ గౌరవాన్ని అందుకోవడం మరో చారిత్రక ఘట్టం. ఇది ఆయన వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా భారత వైద్య శాస్త్రానికి దక్కిన గౌరవంగా భావించబడింది.

వైద్య రంగంలో ఆయన ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. వరుసగా ముగ్గురు భారత రాష్ట్రపతులు? డాక్టర్ నీలం సంజీవ రెడ్డి, జ్ఞానీజైల్ సింగ్, ఆర్. వెంకట రామన్‌లకు గౌరవ శస్త్ర వైద్యుడిగా సేవలందించడం ఆయనపై దేశం ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ఈ బాధ్యతల్లో ఆయన అత్యున్నత వృత్తి నైపుణ్యాన్ని, నైతిక విలువలను పాటిస్తూ ఆదర్శంగా నిలిచారు. 2006 ఫిబ్రవరి 4న ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు. మొత్తానికి డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ జీవితం భారత వైద్య విజ్ఞానంలో ఒక ప్రేరణాత్మక అధ్యాయం. మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను భారతదేశంలో సాధ్యంగా మార్చిన విజ్ఞానిగా, ఫీటల్ కిడ్నీ మార్పిడీ వంటి అత్యాధునిక ఆలోచనలకు బాటలు వేసిన శాస్త్రవేత్తగా ఆయన చేసిన కృషి తరతరాల వైద్యులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. మానవ జీవితాన్ని కాపాడాలన్న సంకల్పం, శాస్త్రీయ దృష్టి, నైతిక బాధ్యత? ఈ మూడు సమన్వయంతో ముందుకు సాగిన ఆయన ప్రయాణం భారత వైద్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.



# డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే కొబ్బరినూనె.. ఎందుకంటే..?

డయాబెటిస్ అనేది ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. దీని బారిన పడుతున్న వారి సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా యుక్త వయస్సులో ఉన్నవారు అధిక శాతం మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అస్తవ్యవస్తమైన జీవన శైలి ఈ వ్యాధి వచ్చేందుకు ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. ఆహారం విషయంలో చాలా మంది తగు జాగ్రత్తలు పాటించడం లేదని, దీని వల్లే టైప్ 2 డయాబెటిస్ వస్తుందని అంటున్నారు. డయాబెటిస్ వచ్చిన వారు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. లేదంటే వ్యాధి మరింత ముదిరే ప్రమాదం ఉంటుంది. ఆహారంలో పిండి పదార్థాలు, చక్కెరలు తీసుకోవడం పూర్తిగా తగ్గించాలి. లేదా మానేస్తే మంచిది. ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

**రోజూ ఇలా తీసుకోవాలి..**

డయాబెటిస్ ఉన్నవారు పిండి పదార్థాలు, చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు పేరుకుపోతాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత మరింత పెరుగుతుంది. దీని వల్ల షుగర్ మరింత ఎక్కువవుతుంది. కనుక ఆయా ఆహారాలను తీసుకోవడం పూర్తిగా తగ్గించాల్సి ఉంటుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తినాలి. దీని వల్ల షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కొబ్బరినూనె డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. కొబ్బరినూనెను రోజూ వంట నూనెగా ఉపయోగించవచ్చు. లేదా రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

**ఇన్సులిన్ నిరోధకతకు..**

డయాబెటిస్ ఉన్నవారు రోజూ కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచవచ్చు. దీంతో ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి సహజంగానే అజీర్తి సమస్య ఉంటుంది. ఆహారం జీర్ణమవడం ఆలస్యం అవుతుంది. కానీ కొబ్బరినూనెను తీసుకుంటే ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే షుగర్ ఉంటే మలబద్దకం కూడా ఇబ్బంది పెడుతుంది. కానీ కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల మలబద్దకం అన్న మాటే ఉండదు. రోజూ ఉదయం సుఖంగా విరేచనం అవుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఆహారంలోని పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది.

**ఇన్‌ఫెక్షన్లకు చెక్..**

కొబ్బరినూనెను సేవించడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. కొబ్బరినూనె యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కనుక వారు కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్‌ఫెక్షన్‌లకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా చర్మంపై, జననావయవాల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. చర్మం పొడిబారకుండా చూస్తుంది. చర్మం కాంతివంతంగా కనిపించేలా చేస్తుంది. అలాగే శిరోజాలు దృఢంగా ఆరోగ్యంగా ఉంటాయి. జుట్టు రాలడం తగ్గిపోతుంది. డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరినూనెను తీసుకుంటే ఇలా అనేక రకాలుగా లాభాలను పొందవచ్చు.

# ఆస్తమా ఉందా.. అయితే ఈ చిట్కాలను పాటించండి.. ఉపశమనం లభిస్తుంది..!



చలికాలంలో లేదా ఇతర సమయాల్లో వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చాలా మందికి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యల బారిన పడుతుంటారు. అయితే ఇవి సహజంగా వచ్చేవే. కానీ ఆస్తమా ఉన్న వారికి మాత్రం సీజన్లు మారినప్పుడు లేదా చల్లని వాతావరణం ఉన్నప్పుడు తీవ్రంగా ఇబ్బంది కలుగుతుంది. ఆస్తమాతో అల్లాడిపోతారు. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. అయితే ఆస్తమా ఉన్నవారు డాక్టర్ ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. అలాగే ఆహారం విషయంలోనూ అనేక జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అయితే ఆస్తమా ఉన్నవారు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల సమస్య నుంచి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. ఊపిరి సరిగ్గా పీల్చుకోగలుగుతారు.

**పసుపు..**

ఆస్తమా ఉన్నవారికి పసుపు ఎంతో మేలు చేస్తుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆస్తమా నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అందుకుగాను రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపును కలుపుకుని తాగాలి. ఇలా రోజూ చేయాలి. దీని వల్ల ఆస్తమా లక్షణాల నుంచి ఉపశమనం పొందవచ్చు. అలాగే ఆహారం విషయానికి వస్తే ఫ్లేవనాయిడ్స్, విటమిన్లు సి, డి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కూడా ఆస్తమా ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ ఆహారాల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తీసుకుంటే శ్వాస నాళాల వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల శ్వాస నాళాలు క్లియర్‌గా మారి ఊపిరి సరిగ్గా తీసుకోగలుగుతారు. ఇందుకు గాను నారింజ, నిమ్మ, కివీ, ఆలుగడ్డలు, పాలు, చేపలు, గుడ్లు, లివర్, జున్ను, తృణ ధాన్యాలు, సిట్రస్ పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది.

**అల్లం..**

ఆస్తమా ఉన్నవారు టీ, కాఫీలను తరచూ తాగుతుండాలి. చక్కెర లేకుండా బ్లాక్ టీ లేదా బ్లాక్ కాఫీ తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. వీటిల్లో అధికంగా ఉండే కెఫీన్ ఆస్తమా లక్షణాల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే శ్వాసనాళాలపై పడే ఒత్తిడి తగ్గిపోతుంది. దీంతో శ్వాస నాళాల వాపులు తగ్గిపోతాయి. అయితే కెఫీన్‌ను మరీ అధికంగా తీసుకోకూడదు. రోజుకు 3 లేదా కప్పుల టీ లేదా కాఫీ తాగాలి. అంతకు మించి తాగకూడదు. ఇక ఆస్తమాను తగ్గించుకునేందుకు అల్లం కూడా బాగానే పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. శ్వాస నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీని వల్ల శ్వాస సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం రసాన్ని రోజూ రెండు పూటలా పూటకు ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**యూకలిప్టస్ ఆయిల్..**

యూకలిప్టస్ ఆయిల్‌ను వాడుతున్నా కూడా ఆస్తమా లక్షణాలను తగ్గించుకోవచ్చు. ఇది దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో సహాయం చేస్తుంది. శ్వాసనాళాల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. కఫం కరిగిపోతుంది. ఒక ఖర్చీఫ్ మీద కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి దాన్ని నిద్రించేటప్పుడు ముక్కుకు దగ్గరగా పెట్టుకోవాలి. లేదా మరుగుతున్న నీటిలో కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి అనంతరం వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ విధంగా పలు ఆహారాలను తీసుకుంటూ ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఆస్తమా లక్షణాలను చాలా వరకు తగ్గించుకుని ఉపశమనం పొందవచ్చు.

# లావు ఉన్న వారికి నిమ్మ తొక్కలు ఓ వరం.. ఎలా అంటే?



మనమందరం నిమ్మకాయలను వివిధ సందర్భాల్లో ఆహారంలో వినియోగిస్తుంటాము. అయితే ఎక్కువ మంది నిమ్మ రసాన్ని వాడుకుని.. దాని తొక్కలను పడేస్తుంటారు. అలా తొక్కే కదా అని పడేస్తే.. మనం చాలా నష్టపోయినట్లే అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అధిక బరువు ఉన్న వాళ్లకు ఈ నిమ్మ తొక్కలు వరం లాంటివి. వాటిని సరిగ్గా వినియోగించుకుంటే.. బాడీ ఫ్యాట్ తగ్గి.. నాజూగ్గా మారవచ్చు. మరి.. నిమ్మ తొక్కలను ఎలా ఉపయోగిస్తే.. అధిక బరువు తగ్గొచ్చు ఇప్పుడు తెలుసుకుందాం..

నిమ్మ జ్యూస్ లో కంటే తొక్కలోనే ఎక్కువ పోషకాలు ఉంటాయని చాలా మందికి తెలియదు. ఈ తొక్కలు ఒక న్యూట్రియెంట్ పవర్ హౌస్ లాంటవి అని నిపుణులు చెబుతున్నారు. ఈ తొక్కలో విటమిన్-సి, డీ-లిమొనెన్, ఫెక్టిన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ సీ శరీరంలోని రోగ నిరోధక శక్తిని బూస్ట్ చేస్తుంది. అలానే మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి కణాల డ్యామేజ్‌ను విటమిన్-సి ఆపుతుంది. అలానే దీనిలోని ఫైబర్, ఫెక్టిన్ అనేవి జీర్ణ వ్యవస్థకు హెల్ప్ చేస్తాయి. వీటి వల్ల త్వరగా ఆకలి వేయదు. ఫ్లేవనాయిడ్స్, డీ-లిమొనెన్ లు మెటబాలిజంను పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. బోన్ హెల్త్‌కు కాల్షియం, మెగ్నీషియం బలం ఇస్తాయి.

నిమ్మ తొక్కలో ఉండే డీ-లిమొనెన్ శరీరంలోని కాంపౌండ్ కొవ్వును కరిగించడానికి మెటబాలిజంను మెరుగుపరుస్తుంది. ఈ తొక్కను మన డైలీ లైఫ్ లో చేర్చుకోవడం చాలా ఈజీ. నిమ్మ తొక్కలను బాగా కడిగిన తర్వాత ఎండలో ఉంచి డ్రై చేయాలి. బాగా ఎండిన తర్వాత మిక్సీలో వేసి .. పౌడర్ లా చేయాలి. ఆ పౌడర్ ను రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగాలి. అలా రోజూ చేయడం వల్ల.. మనకు తెలియకుండానే బాడీ వెయిట్ తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గేందుకు వేలకు వేలు ఖర్చు చేయకుండా నిమ్మ తొక్కలతోనే మార్పు తెచ్చుకోవచ్చు. వాతావరణం మారినప్పుడు వచ్చే వచ్చే జలుబు, దగ్గు లాంటి వాటి నుంచి శరీరం త్వరగా కోలుకునేందుకు నిమ్మ తొక్కలు ఉపయోగపడతాయట.

# పీనట్ బటర్ ఆరోగ్యకరమైందేనా..?

## దీన్ని రోజుకు ఎంత తినాలి..? దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

మార్కెట్‌లో మనకు అనేక రకాల ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. చాలా రకాల ఆహారాలు మనకు ప్రకృతి సహజసిద్ధంగా అందిస్తుంది. కొన్ని రకాల ఆహారాలను మనం తయారు చేసుకుని తింటాం. వాటిల్లో ఆరోగ్యకరమైనవి, అనారోగ్యకరమైనవి కూడా ఉంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారాల విషయానికి వస్తే వాటిల్లో పీనట్ బటర్ కూడా ఒకటి. పల్లీల నుంచి దీన్ని తయారు చేస్తారు. సాధారణంగా చాలా మంది దీన్ని అనారోగ్యకరమైన ఆహారం అని భావిస్తారు. ఎందుకంటే ఇందులో కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి కనుక దీన్ని తినకూడదని, ప్రమాదమని అనుకుంటారు. కానీ ఇందులో నిజం లేదు. ఎందుకంటే పీనట్ బటర్ వాస్తవానికి ఆరోగ్యకరమైనదే. కానీ ఇందులో చక్కెరలు, అనారోగ్యకరమైన కొవ్వులు, ఉప్పు వంటి ఆహారాలను కలపకుండా తయారు చేసింది అయి ఉండాలి. అలాంటి పీనట్ బటర్‌నే మనం తినాల్సి ఉంటుంది. మార్కెట్‌లో చాలా రకాల పీనట్ బటర్ బ్రాండ్లు మనకు లభిస్తున్నాయి. కనుక వాటిని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.

**ప్రోటీన్లు అధికం..**

ఎలాంటి కృత్రిమ పదార్థాలు, చక్కెర, ఉప్పు లాంటి పదార్థాలను కలపకుండా తయారు చేసిన పీనట్ బటర్ అయితేనే మనం ఉపయోగించాలి. అలాంటి పీనట్ బటర్‌ను తింటేనే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి. పీనట్ బటర్ మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మాంసాహారం తినని వారికి కావల్సిన ప్రోటీన్లను పీనట్ బటర్ అందిస్తుంది. ఇందులో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాల కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీని వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. పీనట్ బటర్‌ను తింటే ఆరోగ్యకరమైన కొవ్వులను పొందవచ్చు. ఇందులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మంచి కొవ్వుల జాబితాకు చెందుతాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**కండరాల ఆరోగ్యానికి..**

పీనట్ బటర్‌లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. విటమిన్ ఇ వల్ల చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పీనట్ బటర్‌ను తింటే అధిక మొత్తంలో మెగ్నిషియం లభిస్తుంది. ఇది కండరాలను దృఢంగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు.



యాక్టివ్‌గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. పీనట్ బటర్‌లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి3 అధికంగా ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారం సులభంగా శక్తిగా మారేందుకు దోహదం చేస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి.

**హైబీపీ ఉన్నవారికి..**

పీనట్ బటర్‌లో అధికంగా ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలను తగ్గించి బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పీనట్ బటర్‌ను తింటే జింక్ కూడా అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఈ విధంగా పీనట్ బటర్ మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే మార్కెట్‌లో ఏ పీనట్ బటర్ పడితే దాన్ని కొనకూడదు. కృత్రిమ పదార్థాలు లేని పీనట్ బటర్‌ను కొని వాడితే మేలు జరుగుతుంది. ఇక దీన్ని రోజుకు 2 టేబుల్ స్పూన్లకు మించి తినకూడదు. అలర్జీలు ఉన్నవారు పీనట్ బటర్‌ను తినకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ దీన్ని తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# మాసీవ్ బ్లాక్ బస్టర్‌కు సీక్వెల్ రాబోతోంది!




మలయాళ ఇండస్ట్రీతో పాటు తమిళ, తెలుగు భాషల్లోనూ ప్రామిసింగ్ హీరోగా పేరు తెచ్చుకున్న మలయాళ యంగ్ స్టర్ దుల్కర్ సల్మాన్. మలయాళం కంటె తెలుగులోనే ఎక్కువగా పేరు తెచ్చుకున్న దుల్కర్ వరుసగా తెలుగు సినిమాల్లో నటిస్తున్నాడు. %--%మహానటి%--% సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన దుల్కర్ %--%లక్కీ భాస్కర్%--% మూవీతో మర్చిపోలేని బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. 2024 అక్టోబర్ 31న విడుదలైన ఈ మూవీ మాసీవ్ బ్లాక్ బస్టర్ అనిపించుకుంది.

వెంకీ అట్లూరి డైరెక్ట్ చేయగా ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో ఏకంగా వంద కోట్లకు మించి వసూళ్లని రాబట్టి దుల్కర్ కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది మెమరబుల్ ఫిల్మ్‌గా నిలిచిపోయింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయిన తెలుగు చిత్రాల్లో టాప్‌లో ట్రెండింగ్ అయింది. ఇప్పుడు ఈ మూవీకి త్వరలో సీక్వెల్‌ని తెరపైకి తీసుకురాబోతున్నారు. ఈ మూవీ రిలీజ్ టైమ్‌లోనే సీక్వెల్ టాక్ వినిపించింది.

అయితే దర్శకుడు వెంకీ అట్లూరి, దుల్కర్ కమిట్ అయిన ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాకే దీన్న తెరపైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేశారు. ప్రస్తుతం దర్శకుడు వెంకీ అట్లూరి హీరో సూర్యతో ఓ భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. మరో పక్క దుల్కర్ సల్మాన్ కూడా వరుసగా సినిమాలు చేస్తున్నాడు. పవన్ సాధినేనితో %--%ఆకాశంలో ఒకతార%--%, అయామ్ గేమ్ వంటి సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు తన 41వ ప్రాజెక్ట్‌గా %--%లక్కీ భాస్కర్ 2%--% చేయబోతున్నాడు. రీసెంట్‌గా ఈ సీక్వెల్‌కు సంబంధించిన చర్చల్లో దుల్కర్, వెంకీ అట్లూరి మధ్య జరిగాయని, చర్చలు పాజిటివ్‌గా సాగడంతో స్టోరీని లాక్ చేసి 2026 సెకండ్ హాఫ్‌లో సెట్స్‌పైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం సూర్యతో వెంకీ అట్లూరి ఓ మూవీ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీని వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారట.



## దిశా పటానీ: ఎల్లే కవర్‌పై చంపుతోంది



# బన్నీ - అట్లీ.. ఏంటీ మృణాల్ రోల్ అలా ఉండబోతుందా?



హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. బాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆమె.. టాలీవుడ్ లో స్పెషల్ ఫ్యాన్ బేస్ దక్కించుకుందనే చెప్పాలి. సీతారామం మూవీతో తెలుగులోకి వచ్చిన ముద్దుగుమ్మ.. తన యాక్టింగ్ తో ఒక్కసారిగా ఫిదా చేశారు. సినీ ప్రియుల మదిలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నరనడంలో డౌట్ అక్కర్లేదు. ఆ తర్వాత హాయ్ నాన్న మూవీతో మరోసారి తెలుగు మూవీ లవర్స్ ను మెప్పించారు. ఇప్పుడు డెకాయిట్ మూవీతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. రొమాంటిక్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమాలో అడివి శేష్ సరసన నటిస్తున్న మృణాల్ ఠాకూర్.. వచ్చే ఏడాది ఉగాది పండుగ కానుకగా థియేటర్స్ లో రానున్నారు. అయితే ఇప్పుడు డెకాయిట్ తోపాటు పలు హిందీ సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్- కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న మూవీలో యాక్ట్ చేస్తున్నారని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ గా తెరకెక్కుతున్న ఆ సినిమాలో ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కొన్ని నెలల క్రితం టాక్ వినిపించింది. కానీ కొన్ని రోజులుగా ఆ మూవీలో అల్లు అర్జున్ సిస్టర్ గా మృణాల్ ఠాకూర్ యాక్ట్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దానిపై మూవీ టీమ్ నుంచి ఎవరూ ఎక్కడా లీక్ చేయనప్పటికీ.. వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. మంచి స్కోప్ ఉన్న రోల్ కావడంతో ఆమె సినిమాకు ఓకే చెప్పినట్లు ఊహాగానాలు స్ప్రెడ్ అవుతున్నాయి. సినిమాలో బ్రదర్-సిస్టర్ బాండింగ్ నేపథ్యంలో వచ్చే సీన్స్ హత్తుకుంటాయని టాక్ వినిపిస్తోంది. ఆ ట్రాక్ మూవీ హైలైట్స్ లో ఒకటిగా నిలవనుందట. అందుకే స్టార్ హీరోకు చెల్లెలు రోల్ చేయడానికి కూడా మృణాల్ సిద్ధపడినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అందులో నిజమెంత ఉందో మాత్రం ఎవరికీ తెలియదు. అసలు యాక్ట్ చేస్తున్నారో కూడా తెలియదు. దీనిపై మృణాల్ ఏమైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఇక ఆ క్రేజీ ప్రాజెక్టు విషయానికొస్తే.. అల్లు అర్జున్ విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. మెయిన్ ఫిమేల్ లీడ్ రోల్ లో దీపికా పదుకొణె యాక్ట్ చేస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. వారిద్దరితోపాటు పలువురు హీరోయిన్స్ నటిస్తున్నారని.. అందులో ఒకరు మృణాల్ అని వినికిడి. మాఫియా బ్యాక్ డ్రాప్ లో ఒక పవర్ ఫుల్ డాన్ కథగా సినిమాను అట్లీ తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్ పై అత్యంత భారీ బడ్జెట్ తో కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ ప్రారంభమవ్వగా.. ప్రస్తుతం శరవేగంగా జరుగుతోందని టాక్.